# పాఠశాలల్లో వృత్తి పూర్వక విద్య

# PRE - VOCATIONAL EDUCATION IN SCHOOLS

## మాడ్యూల్ లక్ష్యాలు

ఈ మాడ్యూల్ ద్వారా, శిక్షణార్థి ఈ కింది విషయాలను చేయగలుగుతారు.

- పని ఆధారిత విద్య గురించిన చారిత్రక దృక్పథాలను అర్థం చేసుకోగలగడం.
- భారతదేశంలో నైపుణ్య అభివృద్ధి యొక్క ముఖ్య లక్షణాలను వివరించగలగడం.
- పని అనుభవం మరియు వృత్తి పూర్వక విద్యా కార్యక్రమం యొక్క ఉద్దేశ్యమును వివరించగలగడం.
- సమగ్ర శిక్ష (ఏకీకృత ప్రక్రియ) ద్వారా పాఠశాలల్లో విద్యను వృత్తి పూర్వకంగా మార్చగలగడాన్ని వివరించగలగడం.

## మాడ్యూల్ యొక్క అవలోకనం :

భారతదేశంలో పని ఆధారిత విద్య యొక్క చారిత్రక దృక్పథం, నైపుణ్యాభివృద్ధి యొక్క ప్రస్తుత దృష్టాంతం మరియు పాఠశాల వృత్తి విద్యా కార్యక్రమ సమగ్ర అవలోకాన్ని అందించడానికి ఈ మాడ్యూల్‌ను రూపొందించారు. మొదటగా "పరిచయ సెషన్" పురాతన విద్యావ్యవస్థతో ప్రారంభమై పని ఆధారిత విద్యయొక్క ప్రాముఖ్యత గురించి గొప్ప ఆలోచనాపరుల, తత్వవేత్తల ఆలోచనలను వివరిస్తుంది. భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు విద్య గురించి పై ఏర్పాటు చేసిన వివిధ కమీషన్లు నొక్కి చెప్పిన అంశాలైన వ్యక్తిగత ఉపాధి మరియు జాతీయ ఉత్పాదకతను పెంచడంలో విద్య యొక్క వృత్తీకరణ యొక్క ప్రాముఖ్యత గురించి పరిచయ సెషన్ ఒక పునాదిని నిర్మిస్తుంది. రెండవ సెషన్ భారతదేశంలో నైపుణ్యాభివృద్ధి యొక్క దృష్టాంతాన్ని దాని ముఖ్య లక్షణాలైన సాధారణ విద్యలో వృత్తి నైపుణ్యాలను మిళితం చేయడం, నైపుణ్య అభివృద్ధి పథకాలు మరియు కార్యక్రమాల అమలులో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం మరియు ఉన్నత విద్య యొక్క వృత్తీకరణను వివరిస్తుంది. మూడవ సెషన్ పని అనుభవం కార్యక్రమాన్ని 9 మరియు 10 తరగతులకు వృత్తి పూర్వక విద్యా కార్యక్రమాల గురించి, 11 మరియు 12 తరగతుల పూర్వ పథకమైన మాధ్యమిక విద్య యొక్క వృత్తీకరణ గురించి వ్యవహరిస్తుంది. అభ్యాసకులకు పాఠశాల విద్య యొక్క అభివృద్ధి, పురోగతి మరియు వృత్తీకరణకు సంబంధించిన పలురకాల విషయాలను సమస్యలను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. భారతదేశంలో ఇది పని అనుభవం లేదా సామాజిక ఉపయోగిక ఉత్పత్తి కృత్యం (సోషల్లీ యూస్‌ఫుల్ ప్రొడక్టివ్ వర్క్) ద్వారా 8వ తరగతి వరకు నైపుణ్య ఆధారిత కార్యకలాపాల ద్వారా పరిచయం చేస్తారు. ఇందుకోసం వృత్తి విద్యను 9 నుండి 12 తరగతుల్లో పరిచయం చేశారు. సాధారణ విద్యా విషయాలతో పాటు వృత్తి

ఆధారిత కళా నైపుణ్యాలు కూడ వృత్తి విద్యలో భాగమే దీని ఉద్దేశ్యం ఏమనగా పని ప్రపంచానికి – విద్యను అనుసంధానించడం ద్వారా విద్యార్థులకు మరింత ఉపాధి కల్పించడం. సమగ్ర శిక్ష ద్వారా వృత్తి విద్యను అమలుపరచడం గురించి నాలుగవ సెషను వివరిస్తుంది. 6 నుండి 8వ తరగతి వరకు వృత్తి విద్యా కార్యాక్రమాలను పరిచయం చేయాలనే భావనను వివరిస్తుంది. ఇది పాఠశాలలో వృత్తి విద్యను సమర్థవంతంగా అమలు చేయడానికి వృత్తి విద్యను, విద్యలోని ప్రతి అంశాన్ని, దాని ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి 9 నుండి 12 తరగతుల విద్యార్థులకు పాఠశాల వృత్తి విద్యా కార్యక్రమం యొక్క వివిధ అంశాలను వివరిస్తుంది.







## భారతదేశంలో పని ఆధారిత విద్య గురించిన చారిత్రక దృక్పథం

సెషన్ 1

భారతదేశంలో ఆధునిక విద్యా విధానం వైదిక/ వేద సంబంధ మరియు గురుకుల వ్యవస్థ నుండి ఉద్భవించింది. విద్యార్థులు జీవిత నైపుణ్యాలు, వృత్తిపరమైన నైపుణ్యాలు మరియు క్రమశిక్షణకు సంబంధించిన జ్ఞానం, గురుకుల వ్యవస్థ కాలంలో విస్తారంగా ఉండేది. 'ఉపాధ్యాయుడు' (గురువు) విద్యార్థులతో ఒక బంధాన్ని పెంపొందించుకునేవాడు (శిష్య). విద్యార్థులు కఠినమైన క్రమశిక్షణకు లోబడి, ఉపాధ్యాయుని మార్గదర్శకత్వంలో అధ్యయనం చేసేవారు. ప్రాచీన భారతీయ విద్య కేవలం సైద్ధాంతికమే కాదు, జీవితం మరియు పని (కర్మ) యొక్క వాస్తవికతలకు/ తాత్త్వికతలకు సంబంధించినది. విద్యార్థులు గృహస్థ జీవితానికి సంబంధించిన సూచనలను స్వీకరించమే కాకుండా, వృత్తిలో సామాజిక సేవ శిక్షణ ద్వారా శ్రమ యొక్క గొప్పదనం గురించిన పాఠాన్ని కూడా నేర్చుకుంటారు. సాంఘిక సేవ భారతీయ విద్యా విధానం పురాతన సంస్కృతిని పరిక్షించడంలో సాంస్కృతిక ఐక్యతను ప్రోత్సహించడంలోనూ మరియు బాధ్యత మరియు సామాజిక విలువలను నింపడంలో సహాయపడింది. స్వామి వివేకానంద (1863 – 1902) రవీంద్రనాథ్ ఠాగూర్ (1861 – 1941), శ్రీ అరబింద్ ఘోష్ (1872 – 1950) మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ (1869 – 1948), భీమ్ రావ్ రామ్ జీ అంబేద్కర్ (1891 – 1956) మరియు సర్వేపల్లి రాధాకృష్ణన్ (1888 – 1975) మొదలగు గొప్ప భారతీయ తత్త్వవేత్తలు మరియు ఆలోచనాపరులు విద్యా వ్యవస్థపై వారి అభిప్రాయాలను వ్యక్తపరచారు. వివిధ తత్వవేత్తలు మరియు ఆలోచనాపరుల ఆలోచనలు, అవగాహన, వివిధ కమిటీలు, కమీషన్ల సిఫార్సులు జాతీయ విద్యా వ్యవస్థను రూపొందించడమే కాక, వ్యక్తిగత ఉపాధి మరియు జాతీయ ఉత్పాదకతను పెంచడంలో విద్య యొక్క వృత్తీకరణ యొక్క ఆవశ్యకత మరియు ప్రాముఖ్యతను కూడా ప్రముఖంగా పేర్కొన్నారు. వృత్తి విద్యా వ్యవస్థ యొక్క సాంప్రదాయ విధానం ఆవశ్యకతను 1854లో గుర్తించారు. లార్డ్ చార్లెస్ ఉడ్ "ఉడ్స్ డిస్పాచ్"గా ప్రసిద్ధి చెందిన డిస్పాచ్‌ను భారతదేశ విద్యావ్యవస్థపై "మాగ్నాకార్టా" అని పిలుస్తారు. దేశంలో సాధారణ విద్య యొక్క విస్తరణ ద్వారా వృత్తి విద్యను ప్రవేశపెట్టవలసిన అవసరాన్ని ఉడ్స్ డిస్పాచ్ నందు సూచించారు.

ఇది వృత్తి పాఠశాలలు, సాంకేతిక సంస్థలు మరియు వృత్తి కళాశాలలను స్థాపించాల్సిన అవసరం ఉందని సూచించింది. హంటర్ కమీషన్ (1882) అని కూడా పిలువబడే ఇండియన్ ఎడ్యుకేషన్ కమీషన్ విద్య యొక్క సమస్యలను పరిశీలించింది మరియు ఉన్నత పాఠశాల దశలో రెండు విలక్షణమైన క్రమాలు ఉండాలని సిఫారుసు చేసింది. విశ్వవిద్యాలయ కోర్సుల ప్రవేశ పరీక్ష కోసం విద్యార్థులను సిద్ధం చేయడం, రెండవది అనుభవాత్మక/ ఆచరణాత్మక వృత్తి కొరకు ఉడ్ అండ్ అబోట కమీషన్ (1936) విద్యలో మాన్యువల్ పని యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. మరియు

1) వృత్తి విద్యను వివిధ వృత్తిపరమైన ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు మరియు వృత్తిపరమైన ప్రాంతాలను తక్కువ ప్రాముఖ్యతగా పరిగణించరాదు.

2) వృత్తి విద్యను సాహిత్య మరియు శాస్త్ర విజ్ఞాన విద్యతో సమానంగా పరిగణించాలి మరియు దాని ప్రమాణాన్ని పెంచాలి.

3) వృత్తి విద్యను ఇతర రకాల విద్యలకు పరిపూరకంగా పరిగణించాలి.

4) చిన్న పరిశ్రమలలో నిమగ్నమైన నైపుణ్యం కలిగిన కార్మికులకు కూడా తగిన వృత్తి శిక్షణ ఇవ్వాలి.

5) వృత్తి విద్య కోసం రెండు రకాల పాఠశాలలు ఉండాలి. మొదటిది జూనియర్ వృత్తి పాఠశాల మరియు రెండవది సీనియర్ వృత్తి పాఠశాల, జూనియర్ పాఠశాలలో గ్రేడ్ 8 తరువాత వృత్తి విద్య కోసం మూడేళ్ళ కోర్సు ఉండాలి. సీనియర్ పాఠశాలలో, గ్రేడ్ 11 తరువాత రెండేళ్ళ వృత్తి విద్య ఉండాలి. జూనియర్ వృత్తి పాఠశాలను ఉన్నత పాఠశాలతో సమానంగా పరిగణించాలి మరియు సీనియర్ (ఒకరు) వృత్తి పాఠశాలను ఇంటర్మీడియట్ కాలేజీతో సమానంగా పరిగణించాలి.

6) ఒక వృత్తి కోర్సులో ఉత్తీర్ణత సాధించిన తరువాత సర్టిఫికేట్ ఇస్తారు. ఇది వృత్తి శిక్షణ సమయంలో అభ్యర్థి చేసిన పని నాణ్యతను స్పష్టంగా తెలుపాలి.

7) వృత్తి పాఠశాలలను వృత్తి కేంద్రాల సమీపంలో ఏర్పాటు చేయాలి.

8) వివిధ వృత్తులలో నిమగ్నమైన వ్యక్తుల కోసం పార్ట్‌టైమ్ తరగతులు ప్రారంభించాలి.

9) కార్మికులకు వారానికి $2\frac{1}{2}$ రోజులు వృత్తి పాఠశాలల్లో శిక్షణ ఇవ్వాలి మరియు ఈ $2\frac{1}{2}$ రోజులకు పూర్తి వేతనాలు ఇవ్వాలి.

10) పార్ట్‌టైమ్ పాఠశాలల్లో పగటిపూట శిక్షణ కోసం సదుపాయం కల్పించాలి.

పరీక్షల్లో మానవ శ్రమకు మరియు ఉత్పాదక పనికి సరియైన స్థానం కల్పించాలని మహాత్మాగాంధీ 1937లో పట్టుబట్టారు.

1938లో సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ వార్ధా విద్యా పథకంపై శ్రీ బి.జి. ఖేర్ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. (మహాత్మాగాంధీకి చెందిన నయి తాలీమ్) అన్ని ప్రాంతీయ ప్రభుత్వాలు నయి తాలీమ్ అమలు చేయాలని కమిటీ సిఫార్సు చేసింది. మహాత్మాగాంధీ యొక్క విద్యా ఆలోచనలకు జాకీర్ హుస్సేన్ కమిటీ ఆచరణాత్మక రూపాన్ని ఇచ్చింది. మరియు "ప్రాథమిక విద్య" (బునియాది శిక్ష) 1938లో ప్రాథమిక దశ యొక్క జాతీయ విద్యా విధానంగా ఆమోదించారు.

1947లో భారతదేశం యొక్క స్వాతంత్ర్యం తర్వాత సాంస్కృతిక మరియు మతపరమైన ధర్మాలను విలువైనదిగా మార్చడానికి దేశం అనుసరించాల్సిన విద్యా వ్యవస్థపై చర్చ జరిగింది. అయితే అదే సమయంలో దేశ/ జాతి ప్రగతి కోసం సైన్స్ మరియు టెక్నాలజీ అభివృద్ధి గురించి కూడా చర్చ జరిగింది. దీని కోసం భారతప్రభుత్వం కమీషన్లను నియమించి విద్యా సంస్కరణలకు సలహాలు స్వీకరించింది.

### సెకండరీ ఎడ్యుకేషన్ కమీషన్ (1952–53)

ప్రధానంగా మాధ్యమిక మరియు ఉపాధ్యాయ విద్య గురించి దృష్టి కేంద్రీకరిస్తుంది, ద్వితీయ దశలో కోర్సు యొక్క విస్తరణ/ నానావిధీకరణను సిఫారసు చేస్తుంది. దీని ఫలితంగా బహుళ ప్రయోజన పాఠశాలలు స్థాపించారు. ఈ పాఠశాలలు వ్యవసాయం, హోమ్‌సైన్స్ వ్యాపారం మరియు వాణిజ్యం లలిత కళలు మరియు

మానవీయ శాస్త్రాలలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ప్రాక్టికల్ కోర్సులను అందించాయి తరువాత విద్యా కమీషన్ (1964- 66) మొత్తం విద్యారంగాన్ని సమగ్రంగా సమీక్షించి, విద్య యొక్క అన్ని దశలకు జాతీయ నమూనాను సూచించింది. ఈ దశలో వృత్తి విద్యతో పాటు పని అనుభవ కార్యక్రమాన్ని కూడా పాఠశాలల్లో ప్రవేశపెట్టాలని సూచించింది. నేషనల్ పాలసీ ఆన్ ఎడ్యుకేషన్ (1968) ఈ దశలో సాంకేతిక మరియు వృత్తి విద్య (TVE) కోసం సౌకర్యాలను పెంచాల్సిన అవసరాన్ని ప్రధానంగా గుర్తించింది. జాతీయ విద్యా పరిశోధన, శిక్షణా సంస్థ (నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్.సి.ఇ.ఆర్.టి.) 1976 సెప్టెంబర్‌లో హయ్యర్ సెకండరీ ఎడ్యుకేన్ అండే ఇట్స్ వొకేషనలైజేషన్" అనే పత్రాన్ని ప్రచురించింది. ఈ డాక్యుమెంట్ వృత్తుల ఎంపికలో ఉదారతను తీసుకురావాల్సిన అవసరాన్ని ప్రధానంగా ప్రస్తావించింది. వీటిని నైపుణ్య అవసరాలను, వృత్తి అవకాశాల ఆధారంగా మరియు మానవ శక్తుల అవసరాల ఆధారంగా నిర్ణయించాలని పేర్కొన్నది. ఇందుకోసం జిల్లాలో లేదా జిల్లా సమూహాల్లో, జిల్లాల ఆర్థిక కార్యకలాపాల సర్వేల ద్వారా విద్యార్థులకు ఉపయోగపడే కోర్సులను నిర్ణయించాలని తెలిపారు. 1976-77లో కొన్ని రాష్ట్రాల్లో సాధారణ విద్యా సంస్థలలో, కళాశాల దశలో ఒక వృత్తి విద్యా కార్యక్రమాన్ని (VEP) ప్రవేశపెట్టారు. ఇందులో భాగంగా రెండు సంవత్సరాల వ్యవధితో కూడిన వివిధ రకాల వృత్తి కోర్సులను అందించారు.

జాతీయ విద్యా విధానం (నేషనల్ పాలసీ ఆన్ ఎడ్యుకేషన్) 1986 వృత్తి విద్య యొక్క క్రమబద్ధమైన చక్కటి ప్రణాళిక మరియు కఠినంగా అమలు చేయాల్సిన కార్యక్రమాలను ప్రవేశపెట్టడం విద్యా పునర్ వ్యవస్థీకరణలో చాలా ముఖ్యమైనదని ప్రతిపాదించింది. "వృత్తి విద్య అనేది ప్రత్యేకమైనదిగా ఉంటుంది. విద్యార్థులను సిద్ధం చేయడానికి ఉద్దేశించిన అనేక కార్యకలాపాలతో విస్తరించి ఉన్న అనేక వృత్తులను గుర్తించారు. 1986లో విధానం నిర్ణయాలకు స్థిరమైన కార్యక్రమాలుగా అమలు చేయడానికి ఒక కార్యాచరణ కార్యక్రమాన్ని తీసువచ్చారు. కేంద్రీయ వృత్తి విద్యా సంస్థ (సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వొకేషనన్ ఎడ్యుకేషన్ (CIVE), జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సంస్థ వృత్తి విద్యకు సంబంధించిన అంశాలను పునఃపరిశీలన మరియు అభివృద్ధి చేయడానికి, పర్యవేక్షణ మరియు మూల్యాంకనం చేయడం, వృత్తిపరమైన సబ్జెక్ట్‌లో డిప్లొమా కోర్సులను అడ్వాన్స్ డిప్లొమా ప్రొగ్రామ్ మరియు డిగ్రీ ప్రోగ్రామ్‌లు ప్రవేశపెట్టాలి. వీటిని పాలిటెక్నిక్స్ , యూనివర్సిటీలు, అనుబంధ కళాశాలలు ప్రత్యేక విద్యా సంస్థలలో ప్రవేశపెట్టాలి. నేషనల్ పాలసీ ఆన్ ఎడ్యుకేషన్ (1986) యొక్క ది ప్రోగ్రామ్ ఆఫ్ యాక్షన్ (1992) సెకండరీ స్థాయిలో విద్యా కార్యక్రమం యొక్క వృత్తీకరణ తప్పనిసరిగా ఉండాలని ఉద్ఘాటించింది. ఈ స్థాయిలో విద్యార్థులు వృత్తిని ఎంచుకోవడానికి సిద్ధంగా ఉంటారు కాబట్టి ఇది వృత్తిపరమైన ప్రాధాన్యతలను, స్వీయ - అన్వేషణలను మరియు పనిలో ఉత్పాదకత మరియు పనిలో పాల్గొనడానికి వృత్తిపరమైన ఆసక్తులను మరియు యోగ్యతల శోధనను అభివృద్ధిపరచాలని నొక్కి చెప్పింది.

## కృత్యం -1

## జట్లలో చర్చించడం

**లక్ష్యాలు :**

పని ఆధారిత విద్య యొక్క ప్రాముఖ్యత గురించి శిక్షణార్థులు అవగాహన చేసుకోవడం.

**విధానం :**

- ప్రతి జట్టులో ముగ్గురు శిక్షణార్థులు ఉండేలా జట్లను ఏర్పాటు చేయండి.
- పని ఆధారిత విద్య మరియు వృత్తి విద్యపై చారిత్రక దృక్పథాలపై చర్చించమని ప్రతి జట్టుకు చెప్పాలి.
- ప్రతి జట్టు స్వాతంత్రానికి పూర్వం మరియు స్వాతంత్ర్యానంతర కాలంలో భారతదేశంలో జరిగిన సంఘటనలు వృత్తి విద్యను అభివృద్ధి చేయడానికి దారి తీసిన అంశాల గురించిన జ్ఞానాన్ని పంచుకుంటాయి.

## కృత్యం -2

## నేను ఎవరిని?

**లక్ష్యాలు :**

శిక్షకులను పని ప్రపంచానికి పరిచయం చేయడం, వివిధ వృత్తులకు చెందిన పని చేసే వ్యక్తులు చేసే పనుల గురించి అవగాహన.

**విధానం :**

- శిక్షకులను రెండు లేక మూడు సమాన సభ్యులు గల బృందాలుగా విభజించాలి.
- ప్రతి బృందానికి మేస్త్రి, వడ్రంగి, ప్లంబర్, గృహోపకరణాల సాంకేతిక నిపుణుడు, ఫ్లోరికల్చరిస్ట్ (పూలు పెంచేవాడు), మైక్రో ఇరిగేషన్ టెక్నీషియన్ (సూక్ష్మ సేద్య), బ్యూటీ థెరపిస్ట్, గార్డినర్, సోలార్ పవర్ టెక్నీషియన్ వంటి వృత్తుల పేర్లు పెట్టాలి.
- బృంద సభ్యులు వివిధ వృత్తులలో వ్యక్తులు చేసే పనులను రాస్తారు.
- జట్టు నుండి ఒక సభ్యుడు ముందుకు వచ్చి, నైపుణ్యం కలిగిన వ్యక్తి చేసే పనులను పేర్కొనాలి.
- ఇతర జట్టు సభ్యులు వృత్తిని ఊహించగలగాలి. ప్రతి సరైన అంచనాకు పాయింట్లు ఇవ్వాలి.
- ఆట ఇదే విధంగా కొనసాగుతుంది.

**స్వీయ మదింపు :**

- వృత్తి విద్య యొక్క స్థితిని పెంచడానికి Wood మరియు Abbot కమీషన్ (1936) ఇచ్చిన రెండు ప్రధాన సూచనలు ఏమిటి?
- భారతదేశ స్వాతంత్ర్యానికి ముందు మరియు తరువాత వివిధ కమీషన్లు వృత్తి విద్యకు తగిన ప్రాముఖ్యత ఇవ్వవలసిన అవసరాన్ని ఎందుకు సూచించాయి?

## నైపుణ్యాభివృద్ధి యొక్క ప్రస్తుత స్థితి

సెషన్ – 2

భారతదేశంలో వృత్తి విద్య మరియు శిక్షణలో యువతను అధికంగా పాల్గొనునట్లు చేయాలి (Main stream) నైపుణ్యం కలిగిన మానవ వనరుల ఆవశ్యకత మరియు సరఫరాల మధ్య ఉన్న అసమతుల్యతను తగ్గించడానికి నైపుణ్య అంతరాలను అంచనా వేయడం ద్వారా, పాఠశాలలో పాలిటెక్నిక్ కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలలో వృత్తి విద్యను Main Stream చేయాలి. ఇందుకోసం ప్రభుత్వం – ప్రైవేట్ భాగస్వామ్యాల ద్వారా ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలి. నైపుణ్యం కలిగిన కార్మికుల ముందస్తు అభ్యాసాన్ని గుర్తించడం కోసం మదింపు చేసి ధృవీకరించుకోవాలి. ఇందుకోసం ప్రత్యేక శిక్షణా సంస్థల ద్వారా అందించే నైపుణ్యాభివృద్ధి కోర్సులను ఎంచుకోవడానికి కార్మికుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలి. నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్ వర్క్ (NSQF) ద్వారా అందించబడే వివిధ రకాలైన నైపుణ్యాభివృద్ధి శిక్షణల ద్వారా వారి ఉపాధికి మార్గం వేయాలి.

> ఒక పనిని లేదా ఉద్యోగాన్ని సమర్థతతో నిర్వహించడాన్ని 'నైపుణ్యం' అంటారు.
>
> దీని గురించి ప్రత్యేకంగా అభ్యాసం చేస్తారు. కాబట్టి

నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత కోసం సమగ్ర జాతీయ విధానాన్ని 2015లో రూపొందించారు. 2022 నాటికి 400 మిలియన్ల మందికి శిక్షణ ఇవ్వాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వం స్కిల్ ఇండియా మిషన్‌ను ఏర్పాటు చేసింది. నైపుణ్యాభివృద్ధికి మరియు యువత ఉపాధిని పెంపొందించడానికి ఒక సమగ్ర వ్యూహాన్ని రూపొందించడానికి వివిధ రాష్ట్రాలలో రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి మిషన్లను (SDM) ఏర్పాటు చేశారు. 2009లో స్థాపించిన నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (NSDC) నేతృత్వంలోని పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్ (PPP) మోడల్, ఇప్పుడు వృత్తి విద్యా విధాన ప్రణాళిక మౌలిక సదుపాయాల అభివృద్ధికి, దేశ వృత్తి ప్రమాణాల అభివృద్ధిలో శిక్షణ, అంచనాలలో మరియు ధృవీకరణ వంటి నైపుణ్య అభివృద్ధి కార్యకలాపాలను నిర్వహిస్తుంది. భారత ప్రభుత్వం గుర్తించిన అభివృద్ధి చోటుచేసుకున్న 20 రంగాలలో 2022 నాటికి 150 మిలియన్ల మంది నైపుణ్యాలను పెంపొందించుకోవాలని NSDC ఆదేశించింది. భారతదేశంలో నైపుణ్యాభివృద్ధి పరిస్థితికి సంబంధించిన కీలకాంశాలు కింద ఉన్నాయి.

## సమన్వయ చర్య మరియు పొందిక (Coordinated Action and Coherence) :

కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖల, రాష్ట్రప్రభుత్వాలు, జాతీయ నైపుణ్య అభివృద్ధి సంస్థ (NSDC) మరియు సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్ (SSCS) ల భాగస్వామ్యంతో నైపుణ్యాభివృద్ధి కొరకు సమన్వయ చర్యను ప్రోత్సహిస్తుంది.

భారతదేశంలో నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత గురించిన ప్రత్యేక మంత్రిత్వశాఖను 2014లో ఏర్పాటు చేశారు. ఇది దేశంలోని నైపుణ్యాభివృద్ధి అమలు క్రమబద్ధీకరిస్తుంది. పాఠశాల నైపుణ్యం, నాణ్యత మరియు సుస్థిరతతో నైపుణ్యం కలిగిన వ్యక్తుల అవసరం వంటి సవాళ్ళను ఎదుర్కొనటానికి నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత కోసం ఒక జాతీయ విధానం 2015 జూలైన 15న ఆవిష్కరించారు. మరియు వివిధ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాల మధ్య పొందికను తీసుకురావడం దీని లక్ష్యమై ఉన్నది. ఎక్కువ మంది ప్రజానిధులు మరియు మెరుగైన వనరుల కేటాయింపు యంత్రాంగాలు, వ్యక్తీరించిన మార్గాలు, వివిధరకాలైన శిక్షణ, మరియు ప్రైవేట్ నిబంధనలు, అర్హత నిర్వహణ ద్వారా అవకాశాలను పెంచడం ద్వారా, నైపుణ్యాల అభివృద్ధిలో పాల్గొనేలా చేయడం ద్వారా విధాన పరమైన లక్ష్యం నెరవేరుతుంది.

## వృత్తి విద్యను సాధారణ విద్యతో అనుసంధానించుట (Integrating Vocational Skills with General Education) :

వృత్తి విద్యను సాధారణ విద్యతో జోడించడానికి విద్యకొరకు 2012లో మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ (MHRD)[1] సున్నితమైన పరివర్తన కోసం మరియు పాఠశాల నుండి పని లేదా తదుపరి అభ్యాసకులకు సజావుగా, సరళమైన మార్గాన్ని (Scanless pattway) అందించడానికి ఒక జాతీయ వృత్తి విద్యా అర్హత ఫ్రేమ్‌వర్క్ (NVEOF)ను రూపొందించింది.

1వ తరగతి నుండి 10వ తరగతి వరకు (టేబుల్ 1) ఆరోహణ క్రమంలో అమర్చిన "అభ్యసన ఫలితాల" స్థాయిల శ్రేణిగా నిర్వహించారు. అభ్యసన సంక్లిష్టత మీద స్థాయిలు ఆధారపడి ఉంటాయి. 1 అతి తక్కువ సంక్లిష్టమైనది మరియు 10 అత్యంత క్లిష్టమైనది. ఇది గ్రేడ్ 9 (NSQF స్థాయి 1 నుండి డిప్లొమా (NSQF స్థాయి 5), అడ్వాన్స్‌డ్ డిప్లొమా మరియు డిగ్రీ (NSQF స్థాయిలు 6-10) కళాశాలలు మరియు విశ్వ విద్యాలయాలలో ప్రారంభమైన విస్తృత చట్రం. NSQF యొక్క ప్రతి స్థాయి, కింది రంగాలలో అభ్యసన ఫలితాల ప్రకటనగా వర్ణించబడింది.

1) అవసరమైన ప్రక్రియ/ పద్ధతి 2) వృత్తిపరమైన జ్ఞానం 3) వృత్తి పరమైన నైపుణ్యాలు

---

[1] With the notification of National Skill Qualifications Framework in 2013, the NVEQF was subsumed in NSQF.

## టేబుల్ - 1 NSQF స్థాయి వివరణలు

| క్ర.సం | అవసరమైన ప్రక్రియ | జ్ఞానం | వృత్తి నైపుణ్యం | ముఖ్యమైన నైపుణ్యం | బాధ్యత |
|---|---|---|---|---|---|
| 1. | మునుపటి అభ్యాసం అవసరం లేని, క్రమం తప్పకుండా పునరావృతమయ్యే ప్రక్రియను నిర్వహించడానికి ఒక వ్యక్తిని సిద్ధం చేస్తుంది. | సాధారణ/ సామాన్యమైన వాణిజ్య పరిభాష బోధనా పదాలు, అర్థాలు మరియు వాటిని అర్థం చేసుకొనుటలో సుపరిచితులుగా ఉండుట | సాధారణ మరియు పునరావృత్త, భద్రత మరియు రక్షణ చర్యలు తీసుకుంటుంది. | పఠనం మరియు లేఖనం, సంకలనం, వ్యవకలనం, వ్యక్తిగతఫైనాన్సింగ్, సామాజిక మరియు మత వైవిధ్యం, పరిశుభ్రతమరియు పర్యావరణంతో పరిచయం | ఎల్లప్పుడు నిరంతరం బోధన మరియు సమీప పర్యవేక్షణలో పని చేయడం. |
| 2. | తక్కువ అవగాహన మరియు ఎక్కువ సాధనతో రోజు పురావృతమయ్యే ప్రక్రియలను నిర్వహించడానికి ఒక వ్యక్తిని సిద్ధం చేస్తుంది. | పరిమిత సందర్భంలో పదార్థాలు, సాధనాలు & అనువర్తనాలు, & పని చేయడం. | పరిమిత సందర్భంలో ఉపయోగించే పరిమిత సేవా నైపుణ్యాలు మరియు సాధనాల గుర్తింపు. | రాత పూర్వక & మౌఖిక సందేశాలను ప్రసారం చేయండి. వ్యక్తిగత ఫైనాన్సింగ్, సామాజిక, రాజకీయ మరియు మత వైవిధ్యం, పరిశుభ్రత | బాధ్యత లేదు. ఎల్లప్పుడు నిరంతర బోధన మరియు దగ్గరి పర్యవేక్షణలో పనిచేయండి. |
| 3 | పరిమితమైన కార్యకలాపాలు, రొటీన్ మరియు ఊహించదగిన పనిని | ప్రాథమిక వాస్తవాలు ఉపాధి వాణిజ్యంలో అనువర్తించే ప్రక్రియలు మరియు సిద్ధాంతాలు. | ఆచరణాత్మక నైపుణ్యాన్ని గుర్తుకు తెచ్చుకోండి, ఇరుకైన శ్రేణి అనువర్తనంలో పునరావృతం. | అవసరమైన స్పష్టమైన లిఖిత లేక మౌఖిక భాష, ప్రాథమిక అంకగణిత మరియు బీజగణిత సూత్రాలు, సామాజిక, రాజకీయ మరియు సహజ వాతవారణం యొక్క ప్రాథమిక అవగాహన. | సొంత పని మరియు అభ్యాస బాధ్యత. |

| క్ర.సం | అవసరమైన ప్రక్రియ | జ్ఞానం | వృత్తి నైపుణ్యం | ముఖ్యమైన నైపుణ్యం | బాధ్యత |
|---|---|---|---|---|---|
| 4. | స్థితి స్పష్టమైన ఎంపిక, చేయవలిసిన స్థితిలో ఊహించదగిన పరిస్థితుల్లో పని. | క్షేత్రం యొక్క సమాజం యొక్క వాస్తవిక జ్ఞానం. | తగిన నియమం & సాధనాన్ని ఉపయోగించి నాణ్యమైన భావనలు గుర్తుకు తెచ్చుకొనుట. | అవసరమైన స్పష్టమైన లిఖిత లేక మౌఖిక భాష, ప్రాథమిక అంకగణిత మరియు బీజగణిత సూత్రాలు, సామాజిక, రాజకీయ మరియు సహజ వాతవారణం యొక్క ప్రాథమిక అవగాహన. | సొంత పని మరియు అభ్యాస బాధ్యత. |
| 5 | బాగా అభివృద్ధి చెందిన నైపుణ్యాలు, సుపరిచితమైన సందర్భాలలో స్పష్టమైన ఎంపికకు అవసరమయ్యే ఉద్యోగం. | పని & అధ్యయన రంగంలో వాస్తవాల అవగాహన, పరిజ్ఞానం | ప్రాథమిక పద్ధతులు సాధనాలు & సమాచారాన్ని ఎంచుకోవడం & వర్తింపచేయడం ద్వారా పనిని పూర్తి చేయడానికి మరియు సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన అభిజ్ఞ మరియు ఆచరణాత్మక నైపుణ్యాల శ్రేణి | అవసరమైన గణిత నైపుణ్యం సామాజిక రాజకీయ అవగాహన మరియు సమాచార సేకరణ నిర్వహించడం, ప్రసారం చేయు నైపుణ్యాలు. | సొంత పని మరియు అభ్యాస బాధ్యత. |
| 6 | | విస్తృత సందర్భాలలో ఒక అధ్యయనంలో లేదా ఒక పని రంగంలో వాస్తవ మరియు సైద్ధాంతిక జ్ఞానం | పని లేదా అధ్యయనం రంగంలో నిర్దిష్ట సమస్యలకు పరిష్కారాలను రూపొందించడానికి అవసరమైన జ్ఞానాత్మక మరియు ఆచరణాత్మక నైపుణ్యాల శ్రేణి. | సహేతుకత మరియు గణిత గణనలో మంచి అవగాహన, సాంఘిక మరియు రాజకీయ ఆలోచనలలో మంచి అవగాహన. సమాచార సేకరణ నిర్వహణ మరియు తార్కిక సమాచార మార్పిడిలో సార్థకత. | సొంతపని అభ్యసన బాధ్యత, ఇతరుల పనులు మరియు అభ్యసన యొక్క బాధ్యత |

| క్రమ | అవసరమైన ప్రక్రియ | జ్ఞానం | వృత్తి నైపుణ్యం | ముఖ్యమైన నైపుణ్యం | బాధ్యత |
|---|---|---|---|---|---|
| 7. | విస్తృత శ్రేణి –ప్రత్యేక సైద్ధాంతిక/ సిద్ధాంతపరమైన & ఆచరణాత్మక నైపుణ్యాలు, మారే దినచర్య మరియు మారని దినచర్య సందర్భాలు. అస్థిరమైన మరియు స్థిరమైన నిత్యకృత్య సందర్భాలలో నిమగ్నత / పాల్గొనటలో అవసరమైన అదుపు/ స్వాధీనత. | విస్తృత సందర్భాలలో ఒక పని రంగంలో లేదా అధ్యయనంలో విస్తృత శ్రేణి వాస్తవిక మరియు సైద్ధాంతిక జ్ఞానం. | పని లేదా అధ్యయనం రంగంలో నిర్దిష్ట సమస్యలకు పరిష్కారాలను రూపొందించడానికి అవసరమైన జ్ఞానాత్మక మరియు ఆచరణాత్మక నైపుణ్యాల శ్రేణి. | మంచి తార్కిక & గణిత నైపుణ్యం, సామాజిక, రాజకీయ మరియు సహజమైన పర్యావరణంపై అవగాహన మరియు సమాచారం,నిర్వహణ, కమ్యూనికేషను మరియు ప్రస్తుతీకరణ/ తెలియజేయు నైపుణ్యం. | సమూహం యొక్క ఉత్పాదన/ ఉత్పత్తి మరియు అభివృద్ధి కొరకు పూర్తి బాధ్యత. |
| 8 | స్పష్టమైన సమస్యలకు నిశితమైన సమగ్ర జ్ఞానాత్మక, సైద్ధాంతిక జ్ఞానం మరియు సృజనాత్మక, పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి ఆచరణాత్మక నైపుణ్యాలు స్వీయ అధ్యయనం చేబడుతుంది. మేథో స్వేచ్ఛను, విశ్లేషణాత్మక దృఢత్వం మరియు మంచి భావ వ్యక్తీకరణను ప్రదర్శిస్తుంది. | | | పని/ అధ్యయనంలో అనూహ్యమైన మార్పులు కల్గిన సందర్భంగా అభ్యసన నిర్వహణ అధ్యయనంలో అనూహ్యమైన మార్పులను కలిగిన సందర్భంలో అభ్యాస నిర్వహణ మరియు పర్యవేక్షణ ఇతరుల పనికి బాధ్యత వహించడం. | |
| 9 | ఆధునాతన జ్ఞానం మరియు నైపుణ్యం విషయం యొక్క సున్నిత అవగాహన ప్రావీణ్యతను, నవకల్పనలను ప్రదర్శించడం మరియు వాస్తవ పరిశోధనల వాఖ్యానం పూర్తి చేయడం. | | | సంక్లిష్ట, సాంకేతిక కార్యకలాపాలలో నిర్ణయం తీసుకునే బాధ్యత అనూహ్యమైన పని/ అధ్యయనం స్థితులలో పాల్గొనడం/ ఊహించింది. | |
| 10 | పాండిత్యం మరియు పరిశోధన ద్వారా జ్ఞానానికి నిజమైన/ అసలైన తోడ్పాటు అందించుటకు అత్యంత ప్రత్యేకమైన జ్ఞానం మరియు సమస్య పరిష్కార నైపుణ్యం. | | | అనూహ్య సంక్లిష్ట పరిస్థితులలో పని లేదా అధ్యయనం యొక్క అనూహ్య సంక్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతాయుతమైన వ్యూహాత్మక నిర్ణయాలు. | |

## జాతీయవృత్తి ప్రమాణాలు (National Occupation Standards)

సామర్థ్యము (Competency) అనేది పరిశీలించదగిన మరియు కొలువ గల జ్ఞానం మరియు నైపుణ్యం. నైపుణ్య ప్రమాణాలు మూల్యాంకనం అంచనా (VET) వృత్తి విద్యా శిక్షణ యొక్క నాణ్యతకు కీలకం. అభ్యాసకులకు ఇచ్చిన అర్హతల గుర్తింపు దేశవ్యాప్తంగా ఉన్న పరిశ్రమ లేదా యజమానులు వృత్తి విద్యా శిక్షణ యొక్క నైపుణ్య ప్రమాణాలు మరియు పంపిణీపై ఆధారపడి ఉంటాయి. SSCS లేదా ఇతర ఏజెన్సీలు అభివృద్ధి చేసిన నేషనల్ ఆక్యుపేషన్ స్టాండర్డ్స్ (NOSs)[2]ను నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ కమిటీ (NSQC) పరిశీలించి, సమీక్షిస్తుంది మరియు తరువాత నేషనల్ ఆక్యుపేషన్ స్టాండర్డ్స్ హోదాను ప్రధానం చేస్తుంది. వివిధ రంగాలలో ఉద్యోగ విధుల కోసం NOSS ను కలిగి ఉన్న క్వాలిఫికేషన్ ప్యాక్‌లు నేషనల్ క్వాలిఫికేషన్ రిజిస్టర్ (NQR)లో అందుబాటులో ఉన్నాయి.

ఆస్ట్రేలియా, కెనడా, చిలీ, డెన్మార్క్, జపాన్, మలేషియా, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, ఫిలిప్పీన్, యునైటెడ్ కింగ్‌డమ్ మరియు యునైటెడ్ స్టేట్స్ వంటి అనేక దేశాలు వృత్తి మరియు శిక్షణ ప్రమాణాలను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నాయి. కొన్ని దేశాలు / వివిధ దేశాలకు సంబంధించిన విధానాలను మరియు అంతర్జాతీయ అవసరాలకు తగిన ప్రామాణిక/ జాతీయ ప్రమాణాలను అభివృద్ధి చేయడం ప్రారంభించాయి. నాణ్యమైన అంతర్జాతీయ శ్రామిక శక్తి చైతన్యాన్ని నిర్ధారించడానికి (NSQF) కింద ఉన్న అర్హతలు గ్లోబల్ గుర్తింపు పొందిన అర్హత గల ఫ్రేమ్ వర్క్‌కు అనుగుణంగా ఉన్నాయి.

## ఉన్నత విద్య యొక్క వృత్తీకరణ

ఉన్నత విద్యలో పట్టభద్రులూన వారికి ఉపాధి మార్గాన్ని చూపడానికి ఉన్నత విద్యను నైపుణ్యతారితంగా చేయడమనేది సంక్లిష్టతతో కూడిన విషయం. అందువల్ల ఉన్నత విద్యలో దీనిని సమ్మిళితం చేయడాన్ని వృద్ధిపరచారు. దీని కోసం విశ్వవిద్యాలయాల అనుబంధం కళాశాలలలు, కమ్యూనిటీ కళాశాలు, డిగ్రీ కోర్సులను, వృత్తి సంబంధ కోర్సులను NSQF నిర్ధారించిన విధంగా ఈ కోర్సులు క్రెడిట్ ఫ్రేమ్ వర్క్‌కు సరిపోతున్నాయి. అనగా యు.జి.సి. యొక్క చాయిస్ బేస్ట్ క్రెడిట్ సిస్టమ్ (CBCS) లాగా పరిమాణాత్మక నాణ్యత దశలలో చైతన్యం కలుగచేయడానికి సహకరిస్తున్నాయి. ఈచాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ (CBCS) విద్యార్థులకు నిర్దేశించిన కోర్సులు (కోర్, ఎలెక్టివ్ (లేదా) మైనర్ (లేదా) సాఫ్ట్ స్కిల్ కోర్సులను ఎంచుకోవడానికి అవకాశం ఇస్తుంది.

### కృత్యం -1

### వాదన (డిబెట్)

**శీర్షిక:**

పాఠశాల విద్యావ్యవస్థలో వృత్తి విద్యను ప్రసారం చేయడం కంటే సాధారణ విద్యతో వృత్తి నైపుణ్యాలను ఏకీకృతం చేయడం మంచి ఎంపిక.

నేషనల్ ఆక్యుపేషన్ స్టాండర్డ్స్ (NOS)లు అనేవి కార్యలయంలో విధులు నిర్వర్తించేటప్పుడు, అంతర్లీన జ్ఞానం మరియు అవగాహన యొక్క ప్రత్యేకతలతో పాటు, సాధించాల్సిన పనితీరు యొక్క ప్రమాణాల వివరణలు.

---

2 National Occupation Standards (NOS) are statements of the standards of performance individuals must achieve when carrying out functions in the workplace, together with specifications of the underpinning knowledge and understanding.

**లక్ష్యం :**

శిక్షణార్థులకు వృత్తి విద్య యొక్క సమీకృత విధానం గురించి అవగాహన పెంపొందింప చేయడం.

**విధానం :**

- రెండు జట్లను ఏర్పాటు చేయడం - అంశం లేదా తీర్మానానికి మద్దతు ఇచ్చే నిశ్చయాత్మక బృందం మరియు అంశం లేదా తీర్మానానికి వ్యతిరేకంగా మాట్లాడే ప్రతికూల బృందం.
- నిశ్చయాత్మక బృందం నుండి ఒక సభ్యుడు చర్చను ప్రారంభించాలి మరియు ప్రతికూల బృందం నుండి వచ్చిన సభ్యులు ఇతర జట్టు సభ్యుడు చేసిన ప్రకటనలను ఖండించడానికి అంశాలు రాసి పెట్టుకోవాలి/ జ్ఞాపకం ఉంచుకోవాలి.
- ప్రతి కూల జట్టు సభ్యుడు ఖండనను అందరికి తెలియజేయాలి మరియు చర్చ కొనసాగాలి.
- న్యాయమూర్తి తీర్మానం చేయాలి.

## కృత్యం - 2

## ప్రదర్శన

**శీర్షిక :**

నైపుణ్య అభివృద్ధిలో వివిధ ఏజెన్సీల పాత్ర.

**లక్ష్యం :**

శిక్షణార్థులు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు లేదా పథకాల అమలులో వివిధ ఏజెన్సీల పాత్రలు మరియు విధులను అర్థం చేసుకోవడం.

**విధానం :**

- నైపుణ్యాభివృద్ధిలో నిమగ్నమైన వివిధ మంత్రిత్వ శాఖల వెబ్‌సైట్‌లను మరియు వివిధ సంస్థలు / ఏజెన్సీలు / సంస్థలను సందర్శించండి.
- వివిధ మంత్రిత్వ శాఖలు మరియు వివిధ సంస్థలు ఏజెన్సీలు / ఇన్స్టిట్యూట్‌ల పాత్ర మరియు విధుల గురించిన నివేదికను సిద్ధం చేయండి. వారు అమలు చేస్తున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మరియు పథకాల గురించి కూడా ప్రదర్శనను సిద్ధం చేయండి.

**స్వీయ - ముదింపు :**

1. కింది వాటిపై చిన్న వివరణను (80-100 పదాలలో) రాయండి.

   అ) సాధారణ విద్యలో వృత్తి నైపుణ్యాల ఏకీకరణ/ విలీనం

   ఆ) జాతీయ వృత్తి ప్రమాణాలు (NOS)

   ఇ) ఉన్నత విద్య యొక్క వృత్తీకరణ

## పని అనుభవం మరియు వృత్తి పూర్వక విద్యా కార్యక్రమం

**సెషన్ - 3**

భారతదేశ పాఠశాలల్లో విద్య యొక్క వృత్తీకరణను వివిధ పేర్లతో ప్రవేశపెట్టారు. ప్రాథమిక మరియు మాధ్యమిక పాఠశాల స్థాయిలలో (తరగతులు 1 - 8) దీనిని పని అనుభవం లేదా సామాజికంగా ఉపయోగకరమైన, ఉత్పాదక పని (SUPW) అని పిలుస్తారు.

9 మరియు 10 తరగతులలో దీనిని వృత్తి పూర్వక విద్య అని పిలుస్తారు.

### పని అనుభవ కార్యక్రమం :

కొఠారి కమీషన్ రిపోర్ట్ ఆఫ్ ఎడ్యూకేషన్ కమీషన్ (1964-66) పాఠశాలల్లో, ఇంటిలో, వర్క్‌షాపులో, పొలంలో, కర్మాగారంలో లేదా మరే ఇతర ఉత్పాదక పరిస్థితుల్లోనూ ఉత్పాదక పనిలో పాల్గొనడాన్ని పని అనుభవ కార్యక్రమంగా భావించింది. ఇది పని అనుభవాన్ని ఉద్దేశ్యపూర్వకమైన మరియు అర్థవంతమైన మానవ శ్రమ (శ్రమ సంబంధ పని) అయి ఉండాలని విద్య యొక్క అన్ని దశలలో ముఖ్యమైన భాగం అయి ఉండాలని సిఫార్సు చేసింది. ఇది అభ్యాసకులలో మానవ శ్రమ పట్ల గౌరవం, స్వావలంబన, విలువలు, సహకారం, పట్టుదల, సహాయకత్వం, పని విలువలు, ఉత్పాదక పనికి సంబంధించిన వైఖరులు, మరియు విలువలు మరియు సమాజం పట్ల ఆపేక్ష కలిగి ఉండాలి. ఏదైమైనా, పాఠశాలల్లో పని అనుభవం, సామాజికంగా ఉపయోగపడే ఉత్పాదక పని (SUPW)/ ప్రీ-వొకేషనల్ ఎడ్యూకేషన్ (P.V.E) కార్యక్రమం అమలు తీరు సంతృప్తికరంగా లేదు. ఎందుకనగా పాఠశాలల్లో కాల నిర్ణయ పట్టికలో కోర్సులకు తగినంత సమయం కేటాయించపోవడం, పరీక్షించలేని కోర్సుల స్వభావం, నిధుల లేమి, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు లేకపోవడం మరియు ముడి పదార్థాల లభ్యత తగినంత లేకపోవడం.

### 9 మరియు 10 తరగతులలో - వృత్తి పూర్వక విద్య యొక్క కేంద్ర ప్రాయోజిత పథకం :

లోయర్ సెకండరీ దశలో ప్రీ-వొకేషనల్ ఎడ్యూకేషన్ (PVE) యొక్క కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాన్ని 1993-94లో ప్రవేశపెట్టారు. MHRD ప్రారంభించిన వృత్తి పూర్వక విద్యా పథకానికి అమలు వ్యూహాలను రూపొందించడానికి జూలై 1993లో నిర్వహించిన జాతీయ సమావేశంలో చర్చించిన తరువాత "వృత్తి పూర్వక విద్య గురించిన మార్గదర్శకాలు" అనే పత్రాన్ని 'యన్.సి.ఇ.ఆర్.టి" తీసుకొని వచ్చింది. ఈ వృత్తి పూర్వక విద్యా పథకం యొక్క ప్రధాన లక్షణాలు ఈ కింది విధంగా ఉన్నాయి.

1) పని అనుభవానికి బదులుగా వృత్తి పూర్వక విద్యను అందించవచ్చు.

2) వారానికి కనీసం ఆరు పీరియడ్లు కేటాయించాలి.

3) ఇది ఏఏ పాఠశాలల్లో వృత్తిపరమైన కోర్సులు +2 దశలో అందించబడుతున్నాయో మరియు ఎంచుకున్న ప్రీ-వొకేషన్ కోర్సు కోసం మౌలిక సదుపాయలు అందుబాటులో ఉంటాయో ఆ పాఠశాలల్లో మాత్రమే ఈ పథకాన్ని ప్రారంభించాలి/ పరిచయం చేయాలి.

4) లోయర్ సెకండరీ దశలో వృత్తి పూర్వక విద్యను పూర్తి చేసిన తరువాత పాఠశాల బయటకు వెళ్ళు విద్యార్థులు పాఠశాలలో నిత్యజీవితంలోఉపయోగపడేంత నైపుణ్యాలను వృత్తి పూర్వక విద్య ద్వారా పొంది ఉండాలి. పని అనుభవం మాదిరిగానే ఎస్సెస్‌మెంట్ విధానం ఉంటుంది. 9 మరియు 10 తరగతులలో మూల్యాంకనం పాఠశాలల్లోనే జరుగుతుంది 10వ తరగతిలో ఇచ్చిన గ్రేడ్స్, బోర్డు యొక్క ధృవపత్రాలలో కోర్సు యొక్క పేరుతో ప్రతిబింబిస్తాయి/ కనిపిస్తాయి.

జాతీయ విద్యా విధానం (నేషనల్ ఎడ్యూకేషన్ పాలసీ) 1986లోని నిబంధనలు మరియు వివిధ కమిటీల సిఫారుసులను అనుసరించి, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యూకేషన్ (CBSE) 1995-96 విద్యా సంవత్సరం నుండి వృత్తి పూర్వక విద్యను అందించడం గురించి దాని అధ్యయన పథకాన్ని సిద్ధం చేసింది.

### వృత్తి పూర్వక - విద్య యొక్క లక్ష్యాలు :

1) 9 మరియు 11 తరగతుల విద్యార్థులకు మార్కెట్ అవసరాలకనుగుణంగా ఉపయోగించుకోగల సరళమైన నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం.

2) ఉత్పాదకతను పెంచడంలో వృత్తిపరమైన ఆసక్తులు మరియు అభిరుచులను అభివృద్ధి చేయడం మరియు వృత్తిపరమైన ప్రాధాన్యతలో స్వీయ - అన్వేషణకు అనుమతి ఇవ్వడం.

3) విద్యార్థులు ఉన్నత సెకండరీ స్థాయిలో వారికిష్టమైన వృత్తిపరమైన కోర్సులను ఎన్నుకోవడంలో సౌలభ్యం.

4) విద్యాపరంగా ఆశించిన రీతిలో పని అనుభవంలో, పాల్గొనేలా విద్యార్థులను సిద్ధం చేయడం.

5) పని సంస్కృతికి సంబంధించిన ఆరోగ్యకరమైన విలువలను వృద్ధిపరచడం.

తెనెటీగల పెంపకం, సేంద్రీయ ఎరువులతో తోటల పెంపకం, ఉద్యానవనం, పుట్టగొడుగుల సాగు, వర్మికల్చర్, బేసిక్ బుక్ కీపింగ్ వంటి వివిధ రకాల కోర్సులను NCERT అభివృద్ధి చేసింది. బేసిక్ ఆఫీస్ ప్రాక్టీస్, టైప్ రైటింగ్, ఇంటర్నెట్ కేఫ్, విజువల్ బేసిక్‌తో ప్రారంభించి, ఘరేట్ విద్యుత్ ఉపకర్మోకి మరామత్ ఎవమ్ అనురక్షిన్ (హిందీ), గృహ వైరింగ్, ప్లంబింగ్, పవర్ థ్రెషర్ యొక్క మరమ్మత్తు మరియు నిర్వహణ, మరమత్తు మరియు పెంపకం మరియు విత్తనాల సామాగ్రి, వుడ్‌క్రాఫ్ట్స బ్యాంక్ ఆపరేషన్, బాన్స్‌కాలా (హిందీ), బాతిక్, గుడియా నిర్మాన్, బ్రెడ్ మరియు ఇతర ఈస్ట్ పులియ బెట్టిన ఉత్పత్తుల తయారీ, ఎండబెట్టటడం మరియు నిర్జలీకరణం ద్వారా పండ్లు మరియు కూరగాయలను సంరక్షించడం, ఉప్పు, వెనిగర్ మరియు నూనె ఉపయోగించి పండ్లు మరియు కూరగాయల సంరక్షణ, సౌందర్య సాధనాల ఉత్పత్తి, మృదువైన బొమ్మలు, వస్త్ర సంరక్షణ మరియు రూపకల్పన, టై మరియు డై మరియు హస్తకళ (హిందీ) వంటి అనేక రంగాలలో NCERT వృత్తి పూర్వక విద్యలో మాడ్యూళ్లను రూపొందించింది.

### సెంకదరీ ఎడ్యూకేషన్ యొక్క వృత్తీకరణ యొక్క కేంద్ర ప్రాయోజిత పథకం (1988) :

పదేళ్ల పాఠశాల వ్యవస్థ అంతటా సాధారణ విద్య, విద్యతోపాటు ఉత్పాదక నైపుణ్యాల అభివృద్ధికి మరియు విద్యా కార్యక్రమాన్ని అందించడానికి 1976 - 77లో భారతదేశంలో వృత్తి విద్యను (VEP) ఉన్నత మాధ్యమిక దశలో రెండు సంవత్సరాల పాటు సాధారణ విద్యకు ప్రత్యామ్నాయంగా ప్రవేశపెట్టారు. 1978లో శ్రీ మాల్కం ఎస్. ఆదిశేషయ్య +2 దశలో వృత్తి విద్య కొనసాగడం కోసం పాఠశాల రూపకల్పన ఈ విధంగా ఉండాలని సూచించారు.

1) భాష (మొత్తం సమయం 15%)

2) జనరల్ ఫౌండేషన్ కోర్సు (మొత్తం సమయం 15%) మరియు

3) ఒకేషనల్ ఎలెక్టివ్ సబ్జెక్టులు (మొత్తం సమయం 70%).

సెకండరీ విద్య యొక్క వృత్తీకరణ కొరకు కేంద్ర ప్రాయోజిత పథకం (CSS) ఫిబ్రవరి 1988లో ప్రారంభించబడింది. వ్యక్తిగత ఉపాధిని కల్పించడానికి వివిధ రకాలైన విద్యావకాశాలను అందించడం, నైపుణ్యం మరియు మానవశక్తి యొక్క అవసరం (డిమాండ్) మరియు సరఫరా మధ్య అసమతుల్యతలను తగ్గించడం మరియు ప్రత్యామ్నాయాన్ని అందించడం, ఉన్నత విద్యను అభ్యసించే వారికి అందించడం ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యాలు. రాష్ట్రాలలో పరిపాలనాపరమైన వ్యవస్థను ఏర్పరచడానికి అవసరమైన ఆర్థిక సహాయం గురించిన మార్గదర్శకాలు అందించడం, ప్రాంతాల వారీగా వృత్తి నామూనాలు, పాఠ్యాంశాల తయారీ, పాఠ్యపుస్తకం, వర్క్‌బుక్, పాఠ్యాంశాల మార్గదర్శకాలు, శిక్షణా మాన్యువల్, ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమం, పరిశోధన మరియు అభివృద్ధికి సాంకేతిక సహాయక వ్యవస్థను బలోపేతం చేయుట, మూల్యాంకనం, శిక్షణ మొదలగు వాటి గురించి ఈ పథకం మార్గదర్శకాలను అందించింది. ఇది స్వల్పకాలిక కోర్సులను నిర్వహించడానికి నిర్దిష్ట వినూత్న ప్రాజెక్టుల అమలుకు ఎన్‌జిఓలు మరియు స్వచ్ఛంద సంస్థలకు ఆర్థిక సహాయం అందించింది. 1992–98 కాలంలో పూర్తి కార్యాచరణతో కూడిన పథకం కింద 9000 పాఠశాలల్లో , కళాశాల స్థాయిలలో సుమారు 10 లక్షల మంది విద్యార్థుల సామర్థ్యం పెంచడం కోసం అమలు చేసినది. వ్యవసాయం, బిజినెస్ అండ్ కామర్స్, ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీ, హెల్త్ మరియు పారామెడికల్, హోమ్ సైన్స్ అండ్ హ్యుమానిటీస్ మరియు సైన్స్ అండ్ ఎడ్యుకేషన్ యొక్క ఆరు ప్రధాన రంగాలలో వొకేషనల్ కోర్సులను ప్రవేశపెట్టడానికి సౌకర్యాలు కల్పించారు. కోర్సులు మరియు కోర్సు మెటీరియల్‌ను అభివృద్ధి/ చేయడానికి PSSCIVE బాధ్యత వహించింది. వివిధ కమిటీలు / సమీక్షా బృంధాల సిఫారసుల ఆధారంగా, ఈ పథకం సవరించబడింది మరియు 2012లో సెకండరీ మరియు హైయ్యర్ సెకండరీ విద్య యొక్క వృత్తిపరమైన కేంద్రీకృత ప్రాయోజిత పథకం తిరిగి ప్రారంభించబడింది. ఇది అమలు చేయడానికి సుమారు 25 సంవత్సరాలు పట్టింది. రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాల్లోని 6800 పాఠశాలల్లో వృత్తి విద్యా కోర్సుల్లో 5 % మాత్రమే నమోదును సాధించగలిగింది. VEP అమలులో కీలక అడ్డంకులు ఏమనగా తక్కువ బోధించడం తక్కువ ఆకాంక్ష, విలువ సాధారణ విద్యతో అనుసంధానం లేకపోవడం, నైపుణ్యం – డిమాండ్ మరియు సరఫరా మధ్య అసమతుల్యత, పరిశ్రమలు పాల్గొనకపోవడం నాణ్యతా ప్రమాణాలను తీర్చడానికి సమన్వయంతో కూడిన ప్రయత్నాలు లేకపోవడం మరియు వనరులను సముచితంగా ఉపయోగించలేకపోవడం, పాఠ్య ప్రణాళికలో ఉద్యోగ నైపుణ్యాలు లేకపోవడం, నాణ్యతా భరోసా, సమన్వయంతో కూడిన ప్రయత్నాలు కొరవడడం మరియు సాంకేతికత మరియు పరిశ్రమ యొక్క ప్రస్తుత మరియు భవిష్యత్తు నైపుణ్య డిమాండ్లను తీర్చడానికి, అప్రెంటిస్‌షిప్ శిక్షణను ప్రోత్సహించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచడంపై దృష్టిపెట్టకపోవటం మొదలగునవి VEP అమలులో కీలక అడ్డంకులు.

కరదీపిక
10

## కృత్యం - 1

### ఆలోచించు - జతపరచు - పంచు

**శీర్షిక :**

పని అనుభవ కార్యక్రమం మరియు వృత్తి పూర్వక విద్య.

**లక్ష్యం :**

పని అనుభవం కార్యక్రమం యొక్క వివిధ అంశాల గురించి అవగాహన పెంచడం.

**విధానం :**

- కెఆర్‌పిలు శిక్షణార్థులను స్వతంత్రంగా ఆలోచించి, నోట్స్ రాయడం కోసం ఒక ప్రశ్న వేస్తారు.
  1) పాఠశాలల్లో పని అనుభవ కార్యక్రమం ఎందుకు బాగా అమలు కాలేదు?
  2) పాఠశాలల్లో పని ఆధారిత కార్యకలాపాల యొక్క పరిమితులు ఏమిటి?
  3) పాఠశాలల్లో పని ఆధారిత విద్యను ఎందుకు ప్రోత్సహించాలి?
  4) పాఠశాలల్లో కృత్య ఆధారిత అభ్యసనం ఎలా ఉపయోగపడుతుంది?
  5) వృత్తి పూర్వక విద్యకు పని అనుభవ కార్యక్రమం ఎలా భిన్నంగా ఉంటుంది?
- 10 నిమిషాల తరువాత, కెఆర్‌పి శిక్షణార్థులను సమీపంలోని లేదా కేటాయించిన శిక్షణార్థులతో జత కట్టమని మరియు ఆమోదయోగ్యమైన ప్రతిస్పందనపై ఏకాభిప్రాయానికి రావాలని లేదా అనేక ప్రతిస్పందనలను తయారు చేయమని అడుగుతారు.
- శిక్షణ పొందిన వారు జంటగా చర్చించిన తరువాత, కెఆర్‌పి వారి స్పందనలను తరగతితో పంచుకోవాలని చెప్పాలి.

**స్వీయ-మదింపు :**

కింది వాటిపై చిన్న వివరణను (80 - 100) పదాలలో రాయండి.

- పాఠశాలలో పని అనుభవ కార్యక్రమం
- పూర్వ వృత్తి విద్య
- విద్య యొక్క వృత్తీకరణ.

## సమగ్రశిక్ష కింద విద్య యొక్క వృత్తీకరణ

సెషన్ - 4

నైపుణ్య అభివృద్ధి మరియు వ్యవస్థాపకత కోసం జాతీయ విధానం 2015 (The National Policy - 2015) వచ్చే 5 సంవత్సరాలల్లో 25% పాఠశాలల్లో గ్రేడ్ 9 నుండి సాంప్రదాయ విద్యతో నైపుణ్యాన్ని సమగ్రపరచాలని లక్ష్యంగా పెట్టుకుంది. మరియు అన్ని సాంప్రదాయ మరియు సాంప్రదాయేతర నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు డిసెంబర్ 2018 నాటికి NSQFతో పొత్తు పెట్టుకోవాలి. పాఠశాల విద్యలో విధాన అవసరాలను గ్రహించడానికి ద్వితీయ మరియు ఉన్నత మాధ్యమిక దశలో నైపుణ్య అభివృద్ధిలో అవలంబించిన ప్రధాన నవీన పద్ధతులు మరియు వ్యూహాలు

- విద్యా మరియు వృత్తి విద్యా పాఠ్యాంశాల అనుసంధానం
- ఆర్థిక మరియు సాంఘిక రంగాల నైపుణ్య డిమాండ్లకు అనుగుణంగా కోర్సులను అందించడం.
- అర్హతలను ప్రతిభ మరియు ఉద్యోగ సామర్థ్యాలతో అనుసంధానించడానికి అనువైన పాఠ్యప్రణాళిక రూపకల్పన, అమలు.
- సమర్థులైన ఉపాధ్యాయులు మరియు శిక్షకులను సిద్ధం చేయుడం.
- సామర్థ్య ఆధారిత అభ్యసనం యొక్క మూల్యాంకనం మరియు
- నాణ్యతా హామీ/ భరోసా

వృత్తి విద్యా శిక్షణలోకి బలవంతంగా ప్రవేశపెట్టడం విద్యార్థులకు వృత్తి విద్యా సబ్జెక్టులను అందుబాటులోకి తేవడం దీని ఉద్దేశ్యం.

### సమగ్రశిక్ష కింద 6 నుండి 8 తరగతుల వృత్తి పూర్వక విద్య :

విజ్ఞానశాస్త్రం, సాంఘికశాస్త్రం భాష వంటి సాధారణ విద్యా విషయాలతో నైపుణ్య ఆధారిత కార్యకలాపాలను అనుసంధానించడానికి "సమగ్ర శిక్ష" (పాఠశాల విద్య యొక్క ఇంటిగ్రేటెడ్ స్కీమ్) కింద 6వ తరగతి నుండి 8వ తరగతి వరకు పాఠశాల విద్యను వృత్తీకరించడం, పని ప్రపంచంలో వివిధ ఉత్పాదక పనులకు ప్రాథమిక నైపుణ్య అవసరాలను అన్వేషించడానికి పిల్లలకు అవకాశాలను అందించడంలో ఇది ఉపయోగపడుతుంది. అటువంటి పని ఆధారిత కార్యకలాపాల వెనుక ఉన్న అంతర్లీన ఆలోచన ఏమిటంటే, వాటిని 6వ తరగతి నుండి 8వ తరగతి వరకు ఉన్న విద్య యొక్క ప్రస్తుత అధ్యయన పథకానికి అదనంగా చేర్చడం కాకుండా బోధనా – అభ్యసన ప్రక్రియలో అంతర్భాగంగా మార్చడం. ఇది పుస్తక జ్ఞానం మరియు జ్ఞానం యొక్క అనువర్తనం మధ్య సరిహద్దులను తగ్గించడమే కాకుండా, పని ప్రదేశాలలో నైపుణ్యం లేదా పని ప్రదేశాలలో పిల్లల నైపుణ్యాలను వెలుగులోకి తీసుకువస్తుంది. అవసరాల ముందు పిల్లలను ఉంచుతుంది. తద్వారా భవిష్యత్ కెరీర్ మార్గాన్ని నిర్ణయించడంలో వారికి సహాయపడుతుంది. ఈ బహుళ నైపుణ్య, కార్యకలాపాలు, వివేచనలు విద్యార్థిలోని సౌందర్య విలువలు, సహకారం, జట్టుపని, ముడిపదార్థాల న్యాయమైన ఉపయోగం, సృజనాత్మకత, నాణ్యతపై స్పృహ/ మొ॥ సున్నిత నైపుణ్యాలను (సాఫ్ట్ స్కిల్స్) అభివృద్ధిని

కూడ ప్రోత్సహిస్తాయి. భవిష్యత్ ఉపాధి యొక్క సంభావ్య (Potential) ప్రాంతాలకు సంబంధించిన యోగ్యమైన జ్ఞానాన్ని, నైపుణ్యాల కొరకు విద్యార్థులు వివిధ వృత్తులలో నిమగ్నమైన సంస్థలను మరియు వ్యక్తులను కూడా సందర్శిస్తారు.

భాష, గణితం, విజ్ఞాన శాస్త్రం, సాంఘిక శాస్త్రం, కళ, సంగీతం మరియు పని అనుభవం యొక్క సాధారణ విద్య ఉపాధ్యాయులు వారు బోధించే ఇతి వృత్తాలకు సంబంధించిన నైపుణ్య ఆధారిత కార్యకలాపాల నిర్వాహణలో పాల్గొంటారు. ఈ బోధన – అభ్యసన పద్ధతి పరిశీలన, యుక్తి మరియు అభ్యాసనంపై ఆధాపడి ఉండవచ్చు. డిజైన్, క్రాఫ్ట్ మరియు టెక్నాలజీ సాధారణ విద్యలో భాగమవుతాయి. దీని వల్ల సాంకేతిక విద్యను వృత్తిగా ఎంచుకునేవారి సంఖ్య పెరుగుట మాత్రమే కాక వైవిధ్యత గల విద్యార్థులను ఆకర్షించుటకు సహాయపడును.సంబంధిత విషయ ఉపాధ్యాయుల కార్యాచరణకు తోడ్పడే బోధనా పద్ధతుల వాడకంలో శిక్షణ పొందవచ్చు. ఉదా॥ హ్యాండ్స్ ఆన్ లెర్నింగ్, సమస్య పరిష్కారం, సహకార లేదా జట్టు ఆధారిత ప్రాజెక్టులు, అనేక రకాల వ్యక్తీకరణలు అవసరమయ్యే పాఠాలు, అనేక డొమైన్ల నుండి జ్ఞానం మరియు నైపుణ్యాలను ఆకర్షించే ప్రాజెక్ట్‌పని మొదలగునవి. భవిష్యత్ ఉపాధి యొక్క సంభావ్య ప్రాంతాలకు సంబంధించిన యోగ్యమైన జ్ఞానమును, నైపుణ్యాల కొరకు విద్యార్థులు వివిధ వృత్తులలో నిమగ్నమైన సంస్థలను మరియు వ్యక్తులను సందర్శించవచ్చు.

సాఫ్ట్, హార్డ్ స్కిల్స్ గురించి రూపొందదించిన మాడ్యుల్లు పిల్లలకు పని ప్రపంచాన్ని పరిచయం చేయడానికి వారి భవిషత్తుకు సహకరించే వృత్తి విద్య సబ్జెక్టును ఎంపిక చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. సున్నిత నైపుణ్యాల ద్వారా పిల్లల వ్యక్తిగత మరియు సామాజిక స్థాయిలో క్రియాత్మకంగా మారే వైఖరిని, సామాజిక సామర్థ్యాలను అభివృద్ధి చేసుకుంటారు. సున్నిత నైపుణ్యాల మాడ్యూల్స్, కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు ఐసిటి నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయి. వృత్తి నైపుణ్యాల అంశం కోసం, సాధారణ విద్య విషయాల సిలబస్‌లోని ఇతి వృత్తాలు (థీమ్స్) ఆధారంగా కార్యకలాపాలు సిలబస్‌లో భాగంగా నిర్వహించబడతాయి.

## 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు వృత్తి విద్య :

సెకండరీ స్థాయిలో (క్లాస్ 9 నుండి 10 వరకు) సాధారణ విద్యా విషయాలతో పాటు ఒక వృత్తిపరమైన విషయం – అదనపు లేదా కంపల్సరి సబ్జెక్టుగా ఉంటుంది. హైయ్యర్ సెకండరీ స్థాయిలో (తరగతులు 11 మరియు 12), ఇది తప్పనిసరి (ఎలక్టివ్) సబ్జెక్టుగా ఉంటుంది. వృత్తిపరమైన విషయాల యొక్క పాఠ్యాంశాలు ఒక వృత్తి లేదా రంగంలో ఉద్యోగ పాత్రకోసం నేషనల్ ఆక్యుపేషన్ స్టాండర్డ్స్ (NOS)కు అనుసందానించబడి ఉంటాయి. పాఠశాలల్లో ప్రతీ సెక్షన్‌లో 40 మంది విద్యార్థులతో కూడి రెండు వృత్తి విషయాలను బోధిస్తారు. సమగ్ర శిక్ష కింద 27రాష్ట్రాలు / UTలలో 8433 పాఠశాలలు వృత్తి పరమైన విషయాలను అందిస్తున్నాయి. ప్రస్తుతం 18 రంగాలలో 55 ఉద్యోగ పాత్రల కోసం వృత్తిపరమైన కోర్సులు ఒకేషనల్ కోసం ఆమోదించబడ్డాయి.

## పాఠశాల విద్యా కార్యక్రమం :

**ఇన్‌పుట్ :**

- మౌలిక నిర్మాణ రంగం (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్)
- ఉపాధ్యాయులు / శిక్షకులు (టీచర్స్ / ట్రైనర్స్
- విద్యార్థులు
- బోధన – అభ్యసన సామాగ్రి

**ప్రక్రియలు :**

- నమోదు
- పాఠ్య ప్రణాళిక బోధనాభ్యసన ప్రక్రియ (వ్యవహారము)
- ఉద్యోగ శిక్షణ (ఆన్ – ది – జాబ్ ట్రైనింగ్)
- మూల్యాంకనం మరియు మదింపు

**అవుట్ పుట్ :**

- ధృవీకరించిన నైపుణ్యం కల్గిన మానవశక్తి (సర్టిఫైడ్ స్కిల్డ్ మ్యాన్‌పవర్)

***సెక్టార్స్ (రంగాలు) :***

పాఠశాల వృత్తి విద్యా కార్యక్రమం ద్వారా వృత్తిపరమైన విషయాలను అందించే రంగాలు ఈ కింది విధంగా ఉన్నాయి.

| క్ర.సం | సెక్టార్ (రంగం) |
|---|---|
| 1 | వ్యవసాయం |
| 2 | దుస్తులు, మేడ్ – అప్స్ మరియు హోమ్ ఫర్నిషింగ్ |
| 3 | ఆటోమోటివ్ |
| 4 | బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ |
| 5 | బ్యూటీ అండ్ వెల్నెస్ |
| 6 | బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ |
| 7 | ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్‌వేర్ |
| 8 | హెల్త్ కేర్ |
| 9 | ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ – ఐటి ఎనేబుల్డ్ సర్వీసెస్ |
| 10 | లాజిస్టిక్స్ |
| 11 | మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ |
| 12 | ఆర్గనైజ్డ్ రిటైల్ |
| 13 | ప్లంబింగ్ |
| 14 | పవర్ సెక్టార్ |
| 15 | ప్రైవేట్ సెక్యూరిటీ |
| 16 | టెలికమ్యూనికేషన్ |
| 17 | టూరిజం అండ్ హాస్పిటాలిటీ |

**ఒకేషనల్ కోర్సుల పరిచయం :**

| | |
|---|---|
| ఒకేషనల్ కోర్సుల ఎంపిక | రాష్ట్రాలు / యు.టి.లచే నిర్వహింపబడే వృత్తిపరమైన కోర్సు ఎంపిక మానవీయంగా మరియు స్థానికంగా నైపుణ్య అవసరాలను అంచనా వేయడం ద్వారా జరుగుతుంది. |
| మౌలిక సదుపాయాల నిర్మాణం | విద్యార్థుల సమర్థవంతమైన ఆచరణాత్మక శిక్షణను నిర్ధారించడానికి పాఠశాలల్లో మౌలిక సదుపాయాల తరగతి గది – కమ్ – ల్యాబ్ / వర్క్‌షాపు అభివృద్ధి చేయబడతాయి. ల్యాబ్ పరికరాలు మరియు వనరులు సంబంధింత పాఠ్యాంశము యొక్క అవసరాలు మరియు ఆర్థిక పరిమితులపై ఆదారపడి ఉంటాయి. ప్రయోగశాల / వర్క్‌షాపు ఏర్పాటుకు సాధనాలు, పరికరాలు మరియు సామాగ్రి జాబితాను సంబంధిత సెక్టార్ స్కిల్ కౌన్సిల్‌తో సంప్రదించి PSSCIVE అందిస్తోంది. |
| విద్యార్థుల నమోదు | వృత్తి విద్యలో ప్రత్యేక సమూహాల భాగస్వామ్యాన్ని నిర్ధారించడానికి నమోదు డ్రైవ్‌లు, ప్రత్యేక సౌకర్యాల కల్పన, తల్లిదండ్రులు మరియు సమాజ ఆదారిత సంస్థలతో కలిసి పని చేయడం జరుగుతుంది. మాస్ మీడియా (వార్తాపత్రికలు, రేడియో, ఇంటర్నెట్ మొదలైనవి) మరియు ర్యాలీల ద్వారా విస్తృతమైన అవగాహన మరియు ప్రచార కార్యక్రమాలు, వృత్తి విద్య పట్ల ప్రతికూల వైఖరిని తొలగించడం మరియు యువ విద్యార్థులను ఒకేషనల్ కోర్సులకు ఆకర్షించడం కోసం చేపడతారు. |
| ఒకేషనల్ గైడెన్స్ మరియు | బాలికల కోసం ప్రత్యేక కౌన్సిలింగ్ సెషన్లను నిపుణులు మరియు కౌన్సిలింగ్ సలహాదారులతో కూడిన వృత్తిపరమైన మార్గదర్శకత్వం మరియు కౌన్సిలింగ్ డ్రైవ్‌లు పాఠశాలలలో నిర్వహించబడుతున్నాయి. |
| వృత్తి ఉపాధ్యాయుల నియామకం | ఒకేషనల్ టీచర్స్ / ట్రైనర్స్ సహాయంతో ఒకేషనల్ కోర్సులు నిర్వహిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం లేదా NSDC ఒకేషనల్ ట్రైనింగ్ ప్రొవైడర్స్ (VTPS) తోపాటు అతిథి ప్యాకల్టీని అవసరాల ప్రాతిపదికన నియమిస్తారు. నియామకం, సేవా పరిస్థితులు, మూల్యాంకనం, మూల్యాంకనం గుర్తింపు మరియు రివార్డుల కోసం ప్రమాణాలు మరియు ప్రక్రియల కోసం సాధారణ నియమాలు మరియు ప్రమాణాలు అన్ని రాష్ట్రాలు / UTలలో PSSV చేసిన సిఫార్సులు అమలు చేయబడుతున్నాయి. |

## వృత్తిపరమైన విద్యా ప్రణాళిక

| అభ్యసన ఫలితాల ఆధారమైన | అభ్యాస ఫలితాలపై ఆధాపడిన వృత్తిపరమైన పాఠ్యాంశాలు |
|---|---|
| | వృత్తి విద్యా ప్రణాళిక కింది అభ్యసన ఫలితాల ఆధారంగా ఉంటుంది.<br>1) ఉపాధి నైపుణ్యాలు మరియు<br>2) వృత్తిపరమైన నైపుణ్యాలను కల్గి ఉన్నాయి.<br>ఉపాధి/ ఉద్యోగ నైపుణ్యాల మాడ్యూల్స్‌లో కమ్యూనికేషన్ స్కిల్స్, స్వీయ – నిర్వహణ నైపుణ్యాలు, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ నైపుణ్యాలు, వ్యవస్థాపకత నైపుణ్యాలు మరియు హరిత నైపుణ్యాలు ఉంటాయి.<br>కమ్యూనికేషన్ స్కిల్స్ · స్వీయ నిర్వహణ · ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ నైపుణ్యాలు · వ్యవస్థాపక నైపుణ్యాలు · హరిత నైపుణ్యాలు |

## జాతీయ అభివృద్ధి సంస్థకు సమాంతరం చేయబడింది

| | |
|---|---|
| వృత్తి ప్రమాణాలు | వివిధ రంగాలలోని ఉద్యోగ విధుల యొక్క క్వాలిఫికేషన్ ప్యాక్స్ (QP)లో ఇవ్వబడిన నేషనల్ ఆక్యుపేషన్ స్టాండర్డ్స్ (NOSs)[3] ఆధారంగా అభ్యసన ఫలితాలు ఉంటాయి. |
| జాతీయ విద్యా ప్రణాళిక & పాఠ్యక్రమ సామాగ్రి అభివృద్ధి సంస్థ | భోపాల్ లోని PSS సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఒకేషనల్ ఎడ్యూకేషన్ చేత పాఠ్యాంశాలు మరియు పాఠ్య పుస్తక సామగ్రి అభివృద్ధి జరుగుతుంది. బోధనా అభ్యాస సామాగ్రిలో విద్యార్థుల పాఠ్యపుస్తకం ఉపాధ్యాయ కరదీపిక మరియు ఇ – లెర్నింగ్ మెటీరియల్స్ ఉన్నాయి. |
| కీలక అధికారుల సామర్థ్యం నిర్మాణం<br>రాష్ట్ర విద్యా విభాగాలు మరియు బోర్డు అధికారులకు ఓరియంటేషన్ కార్యక్రమం | రాష్ట్ర మరియు జిల్లాస్థాయిలో విద్యాశాఖ అధికారులు, ప్రిన్సిపాల్స్ మరియు వొకేషనల్ కో–ఆర్డినేటర్లు రాష్ట్రాలు / UTలలో విద్య వృత్తీకరణ యొక్క సమర్థవంతమైన అమలుకై పున:శ్చరణ అందుకుంటారు. |
| వృత్తి ఉపాధ్యాయులు / శిక్షకులకు శిక్షణా కార్యక్రమం | ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడానికి PSSCIVE ప్రధాన సమన్వయ సంస్థగా పనిచేస్తుంది. కొత్తగా నియమించబడిన వృత్తి |

3 The National Occupation Standard (NOS) specifies the standard of performance an individual must achieve when carrying out a function in the workplace, together with the knowledge and understanding they need to meet. These are made available on the website of NCERT and PSSCIVE.

ఉపాధ్యాయులకు 10 రోజుల కాల పరిమాణంలో ప్రేరణ సిక్షణను ఎంపిక చేసిన ఉపాధ్యాయుల / నైపుణ్యం శిక్షకులందరికి రాష్ట్రాలు / UTలు నిర్వహిస్తాయి. బోధన, సబ్జెక్ట్ కంటెంట్ మరియు వృత్తి విద్య యొక్క ఇతర సంబంధిత అంశాలపై 5 రోజుల (ఇన్ – సర్వీస్) వృత్యంతర శిక్షణా కార్యక్రమాలు, అవసరమైన అనుభవాలు మరియు నైపుణ్యం కలిగిన శిక్షణా సంస్థల ద్వారా అన్ని ఉపాధ్యాయుల శిక్షకుల కోసం PSSCIVE మరియు రాష్ట్ర విద్యా విభాగాల చేత నిర్వహిస్తారు. PSSCIVE మరియు సెక్టార్ స్కిల్ కౌన్సిల్‌ల సహకారంతో ఈ శిక్షణా కార్యక్రమాలను రాష్ట్ర ఆచరణ సంస్థ (Implementing) నిర్వహిస్తుంది. కమ్యూనికేషన్ స్కిల్స్ స్వీయ నిర్వహణ నైపుణ్యాలు, ఐసిటి నైపుణ్యాలు, వ్యవస్థాపకత నైపుణ్యాలు, హరితనైపుణ్యాలు, వృత్తిపరమైన మార్గదర్శకత్వం మరియు కౌన్సిలింగ్ మరియు మదింపు మరియు– మూల్యాంకనంపై శిక్షణా కార్యక్రమాలు PSSCIVE మరియు స్టేట్స్/ UTలచే ఇవ్వబడతాయి. వృత్తి ఉపాధ్యాయులకు ఇ – లెర్నింగ్ మెటీరియల్స్, భోదనా వీడియో – ఫిల్మ్‌లు మరియు ఇంటరాక్షన్ కంప్యూటర్ ఆధారిత ఎయిడెడ్ ప్రోగ్రామ్‌లను బోధనకు అనుబంధంగా మరియు అభ్యాసకులకు అనేక రకాల అభ్యాసన అనుభవాలను అందించడానికి శిక్షణ ఇస్తున్నారు. డొమైన్ / స్థాప విశిష్ట – నిర్దిష్ట సామర్థ్యాలను మెరుగుపరచడానికి పరిశ్రమ నిపుణులు మరియు సెక్టార్ స్కిల్ కౌన్సిల్ సహాయంతో శిక్షణా కార్యక్రమాలునిర్వహిస్తారు. శిక్షణ అవసరాల విశ్లేషణ మరియు శిక్షణ నాణ్యతను మెరుగుపరచడానికి ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలలో ప్రీ –టెస్ట్ మరియు పోస్ట్ టెస్ట్ నిర్వహిస్తారు.

## విద్యాప్రణాళిక బోధనా :

విద్యాప్రణాళిక బోధన తరగతి గది, ప్రయోగశాల లేదా వర్కుషాపు మరియు క్షేత్రంలో జరుగును. కాలానుగుణంగా (రియల్ – టైమ్) పని అవసరాలను అర్థం చేసుకొనుటకు మరియు అభినందించడానికి, తదనుగుణంగా ఎంపిక చేసుకోవడానికి వీలుగా క్షేత్ర సందర్శనలను పరిశ్రమలలో, వాస్తవ పని పరిస్థితులలో నిర్వహిస్తారు. విద్యార్థులకు వారి స్వంత పెట్టుబడులను ఏర్పాటు చేయడానికి అవసరమైన మార్గదర్శకత్వంతో పాటు వ్యవస్థాపకతపై ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తారు. పరిశ్రమలు, ప్రత్యేక సంస్థలు శిక్షణ పరంగా నిపుణుల ద్వారా / రిసోర్స్ పర్సన్స్ ద్వారా అప్రెంటిస్ షిప్ శిక్షణ కోసం వృత్తిపరమైన పాస్ అవుట్‌లను అందచేయుటలో నిమగ్నమవుతారు. ఇంటర్న్ షిప్ లేదా ఇన్ సర్వీస్ శిక్షణలు ఈ పాఠ్యాంశాల బోధనలో ఒక అంతర్భాగం. విద్యార్థులు కనీసం 80 గంటలు కార్యాలయ అభ్యాసం లేదా ఉద్యోగ అభ్యాసం పూర్తి చేయాలి.

నేషనల్ అక్యుపేషన్ స్టాండర్డ్ (NOS) ఒక వ్యక్తి తాను పని చేసే కార్యలయములో ఏదేని ఒక విధి అప్పగింపబడినప్పుడు ఆ వ్యక్తి ఆ పనిని సాధించుటకు అవసరమైన జ్ఞానాన్ని మరియు ఎంత అవగాహనతో సాధిస్తాడో ఆ వ్యక్తి సాధించిన పనితీరు యొక్క ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. వీటిని NOS - NCERT మరియు PSSCIVE వైబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

వృత్తి ఉపాధ్యాయులు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఐసిటి నైపుణ్యాలు, సాధారణ నైపుణ్యాలు, వృత్తి నైపుణ్యాలు మాత్రమే కాకుండా వృత్తి లేదా వ్యాపార సంస్థలలో సమర్థవంతంగా పనిచేయుటకు నైపుణ్యాలు మరియు విలువలు కల్గి ఉండాలి. అప్పుడే అతను/ ఆమె విద్యార్థులకు వాస్తవ వృత్తి లక్ష్యాలను లేదా భవిష్యత్ లక్ష్యాలను సాధించడానికి సంబంధిత అభ్యసన అనుభవాలను అందించగలరు. వృత్తి బోధనా సామాగ్రిని మరియు బోధనాంశాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి సమర్థవంతమైన కమ్యూనికేషన్ సామర్థ్యం వృత్తి ఉపాధ్యాయులకు ఎంతో మేలు చేస్తుంది. వీరు బోధనా వీడియో ఫిల్మ్‌లు మరియు ఇంటరాక్టివ్ కంప్యూటర్ ఎయిడెడ్ ప్రోగ్రామ్‌లను ఆడియో – విజువల్ ఎయిడ్స్‌తో బోధనకు అనుబంధంగా మరియు సమర్థవంతంగా పాఠ్యప్రణాళిక ట్రాన్స్‌క్షన్ ద్వారా విద్యార్థులకు వివిధ రకాల అభ్యాసనానుభవాన్ని అందించగలుగుతారు.

## వృత్తి ఉపాధ్యాయుడి పాత్ర మరియు విధులు :

- బోధన మరియు శిక్షణా సెషన్లకు ప్రణాళిక తయారుచేయుట
- విషయపరిజ్ఞానం, ఆచరణాత్మక నైపుణ్యాలు, సంభాషణా నైపుణ్యాలు, ప్రస్తుతీకరణ నైపుణ్యాలు, సంఖ్యా నైపుణ్యాలు, సామాజిక నైపుణ్యాలు, బోధనా నైపుణ్యాలు, మూల్యాంకన నైపుణ్యాలు మొదలైన సామర్థ్యాలను ప్రదర్శించుట.
- మల్టీ మీడియాతో సహా పలురకాల బోదన మరియు శిక్షణా ఉపకరణాలను వాడుట.
- విద్యార్థులకు విలువలు, పని విలువలు ప్రదర్శించుట మరియు విద్యార్థుల పట్ల సహానుభూతిని చూపుట.
- భద్రత, ఆరోగ్యం మరియు పర్యావరణం పట్ల జాగురూకతను ప్రదర్శించుట.
- విద్యార్థుల అన్ని రకాల రికార్డులను నిర్వహించుట. (హాజరు రికార్డు, విద్యార్థుల నివేదిక, ఉద్యోగ శిక్షణ రికార్డు, ఉద్యోగ శిక్షణ, మూల్యాంకన రిపోర్ట్, క్షేత్ర సందర్శన రికార్డ్, స్టూడెంట్ లాగ్ బుక్, నాన్ – స్కొలాస్టిక్ అచీవ్మెంట్స్ రికార్డ్ మొదలైనవి).
- విద్యార్థుల పని తీరును నిరంతరం మదింపు చేసి ఫీడ్‌బ్యాకు అందించుట.
- విద్యార్థులను నేర్చుకోవటానికి ప్రేరణ కల్గించుట మరియు స్వీయ – నిర్దేశిత అభ్యాసకులుగా మారటానికి వారిని ప్రోత్సహించుట.
- విద్యార్థుల సామర్థ్యాలను మదింపు చేయుట మరియు వారి పని తీరును మూల్యాంకనం చేయుట.
- ఉద్యోగ శిక్షణ మరియు అప్రెంటిస్ షిప్ శిక్షణ కోసం వృత్తి విద్యార్థుల నియామకానికి సహకరించుట.
- కార్యాచరణ పరిశోధన.
- శిక్షణా కార్యక్రమాలు, సెమినార్లు, సమావేశాలు, వర్క్‌షాప్‌లు మొదలైన వాటిలో పాలొనుట.

## ***అభ్యాసకుల మదింపు మరియు మూల్యాంకనం :***

అభ్యాసకులు పొందిన నైపుణ్యాలను అవార్డు బహుకరించు సంస్థల ద్వారా అనగా సంబంధిత సెక్టార్ కౌన్సిల్‌తో పాటు పాఠశాలను అనుబంధంగా కల్గి ఉన్నది. జాతీయ మరియు రాష్ట్ర బోర్డులు ద్వారా మదింపు చేస్తారు మరియు

ధృవీకరిస్తారు. 10 మరియు 12 తరగతులలో బాహ్య మూల్యాంకనం (External Assessment) మరియు మదింపు మదింపు జరుగుతుంది. పరీక్షలో జ్ఞానం యొక్క రాత పూర్వక, అంచనా (Written Assessment) మరియు ఉపాధి వృత్తి నైపుణ్యాలలో ఆచరణాత్మక నైపుణ్యాలు రెండూ ఉంటాయి. విద్యార్థులు 9 నుండి 12 వరకు విద్యార్థుల పోర్ట్ ఫోలియోను సిద్ధం చేసారు. పరీక్షా విధానం ప్రకారం విద్యార్థుల పోర్ట్‌ఫోలియో మదింపు (Evaluation) చేస్తారు. ఉత్తీర్ణత పొందిన అభ్యర్థికి పరీక్షా బోర్డులు ఇచ్చిన సర్టిఫికెట్‌తో పాటు, NSDC, SSCలు ప్రత్యేక సర్టిఫికెట్ కూడా ఇస్తాయి.

***అభ్యాసకుల స్వేచ్ఛాపూరిత కదలికల చైతన్యం (Vertical mobility of learners) :***

డిప్లొమా, అడ్వాన్స్‌డ్ డిప్లొమా మరియు డిగ్రీకోర్సులుగా అందించే వృత్తిపరమైన కోర్సులకు నిరంతర అందుబాటు ద్వారా వృత్తి విద్యలో స్వేచ్ఛాపూరిత పురోగతి బలోపేతమవుతుంది. డిప్లొమా, అడ్వాన్స్‌డ్ డిప్లొమా మరియు డిగ్రీలకు ఎగ్జిట్ పాయింట్లతో ఒక వృత్తికి సంబంధించిన నైపుణ్యాలు మరియు సాధారణ విద్యకు తగిన విషయాన్ని అందించుటకు గాను విశ్వ విద్యాలయ గ్రాంట్స్ కమీషన్ U.G.C, B.Voc ప్రోగ్రామ్‌ను రూపొందించింది. పాఠ్య ప్రనాళిక 40:60 నిష్పత్తిలో సాధారణ విద్య భాగం మరియు నైపుణ్య విద్య భాగం యొక్క తగిన మిశ్రమం పాఠశాల నుండి వృత్తిపరమైన శిక్షణతో ఉత్తీరణత పొందిన విద్యార్థి (Passont) పాలిటెక్నిక్స్, ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్సిట్యూట్స్‌లో ప్రవేశం పొందుట మాత్రమే కాక ఉన్నత విద్యా సంస్థల్లో బ్యాచిలర్ అఫ్ వొకేషన్ (బి.వోక్) మరియు మాస్టర్స్ ఇన్ వొకేషన్ (ఎం.వోక్) వంటి వృత్తి కోర్సుల్లోకి ప్రవేశించవచ్చు.

***అప్రెంటిస్ షిప్ శిక్షణ :***

'అప్రెంటిస్ షిప్' అనేది ఒక నైపుణ్యాన్ని అభ్యసించాలని కోరుకునే వ్యక్తికి మరియు ఒక పరిశ్రమ/ (అప్రెంటిస్ షిప్ శిక్షణా ప్రదాత లేదా సమర్థత గల యజమాని)కు మధ్య ఒప్పందం.

అప్రెంటిస్‌లకు వారి పని రంగాలలో తాజా అనువర్తనాలు, ప్రక్రియలు మరియు పద్ధతులను బోధిస్తారు. ఇది పాఠశాల / కళాశాల విద్యార్థికి తరగతి గది నుండి పని వాతావరణానికి, పరివర్తన దిశగా కూడా పని చేస్తుంది. 'అప్రెంటిస్' శిక్షణ పొందుతున్నప్పుడు మంచి నైపుణ్యాలు (Soft Skills) పని సంస్కృతి, నీతి మరియు సంస్థాగత ప్రవర్తనను కూడా నేర్చుకుంటారు.

ది నేషనల్ అప్రెంటిస్ షిప్ ట్రైనింగ్ స్కీమ్ (NATS) అనునది సాంకేతికంగా అర్హత కలిగిన యువతకు వారి పని రంగంలో అవసరమైన ఆచరణాత్మక జ్ఞానం మరియు నైపుణ్యాలతో సన్నద్ధం చేయడానికి రూపొందించిన ఒక సంవత్సర కార్యక్రమం. గ్రాడ్యుయేట్/ డిప్లొమా విద్యార్థులకు శిక్షణ ఇచ్చుటకు 126 సబ్జెక్టు రంగాలు ఉన్నవి. అప్రెంటిస్‌లకు వారి పని ప్రదేశంలో సంస్థలు శిక్షణ ఇస్తాయి. అప్రెంటిస్ షిప్ కాలంలో అప్రెంటిస్‌లకు స్టైఫంట్ మొత్తాన్ని చెల్లిస్తారు. అందులో 50% భారత ప్రభుత్వం నుండి యజమానికి తిరిగి చెల్లింపబడుతుంది. శిక్షణ కాలం ముగిసే సమయానికి అప్రెంటిస్‌లకు భారత ప్రభుత్వం సర్టిఫికేట్ ఆఫ్ ప్రొఫిషియెన్సీని జారీ చేస్తుంది. ఇది భారతదేశంలోని అని ఉపాధి కార్యాలయాల్లో (ఎంప్లాయిమెంట్ ఎక్స్చెంజ్‌లలో) చెల్లుబాటు అయ్యే ఉపాధి అనుభవంగా నమోదు చేసుకోవచ్చు. అద్భుతమైన శిక్షణా సౌకర్యాలు కలిగిన కేంద్ర, రాష్ట్ర మరియు ప్రైవేట్ సంస్థలలో శిక్షణ కోసం అప్రెంటిస్‌లను నియమిస్తారు.

| | |
|---|---|
| 1973 1986 మరియు 2014లలో సవరించబడిన అప్రెంటిస్ యాక్ట్ 1961. | అప్రెంటిస్ యాక్ట్ 1961 పరిశ్రమలో అప్రెంటిస్‌లకు శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని నియంత్రించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేశారు. (Industry- అనగా ఏదైనా పరిశ్రమ లేదా వాణిజ్యం, ఇంజనీరింగ్ లేదా నాన్ ఇంజనీయరింగ్ లేదా టెక్నాలజీ లేదా వృత్తి విద్యలో ఏదైనా వాణిజ్యం, వృత్తి విషయరంగాలను నియమింపబడిన వాణిజ్యం లేదా ఐచ్ఛిక వాణిజ్యం లేదా రెంటిగా గుర్తించబడినది). ఉద్యోగ శిక్షణ ఇవ్వడానికి అందుబాటులో ఉన్న సౌకర్యాలను ఉపయోగించుటకు వీలు కల్పిస్తుంది. 1973 మరియు 1986లలో దీని పరిధిలో గ్రాడుయేట్లు, సాంకేతిక నిపుణులు మరియు సాంకేతిక నిపుణులు (వృత్తి) అప్రెంటిస్‌లకు శిక్షణ ఇవ్వడానికి ఈ చట్టం సవరించబడింది.<br><br>ఐచ్ఛిక వాణిజ్యం అంటే ఇంజనీరింగ్ లేదా నాన్ ఇంజనీరింగ్ లేదా టెక్నాజీలో ఏదైన వర్తకం లేదా వృత్తి లేదా ఏదైనా సబ్జెక్ట్ ఫీల్ట్, ఈ చట్టం యొక్క ఉద్దేశ్యాల ప్రకారం యాజమాని నిర్ణయించే ఏదైనా వృత్తిపరమైన కోర్సు.<br><br>అప్రెంటిస్‌లలో నాలుగు వర్గాలు ఉన్నాయి. (1) ట్రేడ్ అప్రెంటిస్, (2) గ్రాడ్యుయేట్ (3) టెక్నిషియన్ మరియు టెక్నీషియన్ (ఒకేషనల్) అప్రెంటిస్.<br><br>ట్రేడ్ అప్రెంటిస్‌ల అర్హతలు 8వ తరగతి ఉత్తీర్ణత నుండి 12వ తరగతి ఉత్తీర్ణత వరకు (10+2) మారుతూ ఉంటాయి.<br><br>శిక్షణా కాలం 6 నెలల నుండి 4 సంవత్సరాల వరకు ఉంటుంది. |
| అప్రెంటిస్ చట్టం 1961 అమలు | ముంబై, కోల్‌కతా, చెన్నై మరియు కాన్పూర్‌లోని నాలుగు ప్రాంతీయ బోర్డ్ ఆఫ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ ద్వారా అప్రెంటిస్ షిప్ శిక్షణా పథకం అమలు చేయబడుతుంది. విద్యార్థుల అప్రెంటిస్ షిప్ శిక్షణకోసం రాష్ట్ర విద్యాశాఖ, జిల్లా విద్యా కార్యాలయం, BOATSతో సంప్రదింపులు, చర్చలు జరుపుకుంటాయి.. |
| అప్రెంటిస్ షిఫ్ శిక్షణ కోసం | ఈ చట్టం అప్రెంటిస్‌గా పనిలో నియమించబడుటకు లేదా ఉండుటకు కనీస వయస్సును 14 సం॥లుగా కనీస వయస్సు నిర్దేశిస్తుంది. మరియు ప్రమాదకర పరిశ్రమలకు సంబంధించిన ట్రేడులలో నియమించబడటం కోసం 18సంవత్సరాలు వయసును నిర్దేశిస్తుంది. |

| | |
|---|---|
| అప్రెంటిస్‌ల సంఖ్య | గుర్తింపబడిన వాణిజ్య మరియు ఐచ్ఛిక వాణిజ్యం కొరకు యజమాని నియమించుకోవలసిన అప్రెంటిస్‌ల సంఖ్యను కేంద్ర ప్రభుత్వం నిర్దేశిస్తుంది. |
| ప్రాథమిక శిక్షణ | ముందస్తు సంస్థాగత శిక్షణ పొందని, ట్రేడ్ అప్రెంటిస్‌లకు ఆచరణాత్మక శిక్షణ కోసం వర్క్‌షాపులో ప్రవేశానికి ముందు ప్రాథమిక శిక్షణ ఇవ్వబడుతుందని. ఈ చట్టం పేర్కొంది. తగిన సదుపాయాలు కలిగిన ఏ సంస్థలోనైనా ఇటువంటి శిక్షణ ఇవ్వవచ్చని బిల్లు పేర్కొంది. |

***ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ యూనిట్ (PMU) :***

రాష్ట్ర స్థాయిలో ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ యూనిట్‌ను **(PMU)** మార్గదర్శకాలు మరియు నిబంధనల ఆధారంగా వృత్తి విద్యా కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయడం మరియు పర్యవేక్షించడం కోసం కొన్ని రాష్ట్రాలు ఏర్పాటు చేశాయి. పాఠశాల విద్య యొక్క వృత్తీకరణ పథకం యొక్క సరైన పర్యవేక్షణ మరియు మూల్యాంకనం కోసం సమాచార నిర్వహణ వ్యవస్థను MHRD కల్పించింది.

***వృత్తిపరమైన పాస్ అవుట్ల నియామకం :***

రాష్ట్రాలు విద్యార్థులకు ఉపాధి మార్గం చూపడానికి నైపుణ్యారంగాలు, మండలులు ద్వారా వేదికలను ఏర్పరచి యాజమానులతో, నియాయమకులతో పరస్పరం చర్చించడానికి వీలుగా ఉద్యోగ మేళాలను / ఉత్సవాలను నిర్వహిస్తారు. ప్రభుత్వ పథకాలు, విద్యా సౌకర్యాల గురించి తగిన సమాచారాన్ని ఇస్తారు.

***విద్యా ఋణాలు :***

వృత్తి శిక్షణ మరియు అధ్యయనాల కోసం విద్యాఋణాలు – ట్యూషన్ / కోర్సుఫీజు, పరీక్ష / లైబ్రరీ/ ప్రయోగశాల రుసుము, పుస్తకాల కొనుగోలు, పరికరాలు మరియు పరికరాల కొనుగోలు మరియు భద్రతా డిపాజిట్ మొదలగు ఖర్చులను భరిస్తుంది. కేంద్రం లేదా రాష్ట్ర బోర్డులచే గుర్తింపబడిన పాఠశాలలకు NSQF, ఇండస్ట్రీయల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్స్ ITIS కోర్సులు, పాలిటెక్నిక్స్, నైషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (NSDC) అనుబంధ శిక్షణ భాగస్వాములై ఉంటాయో ఆ కళాశాలలకు బ్యాంకులు ఋణాలను మంజూరు చేస్తారు. కోర్సులు లేదా శిక్షణ, NSQF పరిధిలోకి వచ్చే సంస్థ నుండి సర్టిఫికేట్, డిప్లొమా లేదా డిగ్రీలు అందించాలి. అనుషింగిక లేక మూడవ పార్టీ హామి అవసరం లేదు. తల్లిదండ్రులు / సంరక్షకులు విద్యార్థితో పాటు ఉమ్మడి ఋణగ్రహీత మరియు జీవిత భాగస్వామి తల్లిదండ్రులు, సహజ సంరక్షకులతోపాటు సహదరఖాస్తుదారుగా వ్యవహరిస్తారు.

## కృత్యం - 2

## రోల్ ప్లే

**శీర్షిక :**

వృత్తి విద్య మరియు శిక్షణ యొక్క ప్రాముఖ్యత.

### పరిస్థితి :

ఒక అమ్మాయి తన పుట్టినరోజు జరుపుకోవాలని కోరుకుంది. కొన్ని కారణాల వల్ల ఆరోజు మార్కెట్ మొత్తం మూసివేయబడింది. ఆమె స్నేహితులలో ఒకరు బేకరీలో ఒకేషనల్ కోర్సు పూర్తి చేశారు. అతను ఆమె కోసం ఒక కేక్ సిద్ధం చేయడానికి స్వచ్ఛందంగా ముందు కొచ్చాడు.

### విధానం :

- ప్రతి గ్రూప్‌లో ముగ్గురు విద్యార్థులతో గ్రూప్స్ తయారు చేయండి.
- రోల్ ప్లే కోసం పాత్రలను గుర్తించండి.
- ముగ్గురు వ్యక్తుల మధ్య సంభాషణ చేయించండి.
- దీని నుంచి మీరు నేర్చుకున్న విషయాలను చర్చించండి.

### స్వీయ-మదింపు :

- వృత్తి ఉపాధ్యాయుడు చాలా ముఖ్యమైనదని మీరు భావించే మూడు సవాళ్లను వివరించండి.
- వృత్తి ఉపాధ్యాయుడి యొక్క ఏదైనా ఐదు ప్రధాన పాత్రలు మరియు విధులను రాయండి.
- విద్యార్థులకు వృత్తిపరమైన జ్ఞానం మరియు నైపుణ్యాలను అందించడానికి ఉపాధ్యాయునికి ఉండవలసిన మూడు నైపుణ్యాలను సంక్షిప్తంగా (50 పదాలు) వివరించండి.

### నిర్వచనాలు మరియు ఆకానిమ్స్ :

Vocational Education

"సాధారణ జ్ఞానంతో పాటు, సాంకేతిక పరిజ్ఞానం మరియు సంబంధిత శాస్త్రాల అధ్యయనం, ఆచరణాత్మక నైపుణ్యం సముపార్జన తెలుసుకోవడం వైఖరులు మరియు వృత్తులకు సంబంధించిన అవగాహనతో కూడిన విద్యా ప్రక్రియ యొక్క అన్ని రూపాలు మరియు స్థాయిలు" ఆర్థిక మరియు సామాజిక జీవితంలోని వివిధ రంగాలు (యునెస్కో)గా నిర్వచించబడినది.

### *విద్య యొక్క వృత్తీకరణ రెండు కోణాలను కలిగి ఉంది :*

పదేళ్ల పాఠశాల విద్యలో సాధారణ విద్యతో పాటు సాధారణ మరియు ప్రాథమిక సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధికి నిబంధన.

వ్యక్తి యొక్క ఉపాధిని పెంచడానికి మరియు అతన్ని / ఆమెను పని ప్రపంచానికి సిద్ధం చేయడానికి హైయ్యర్ సెకండరీ దశ మరియు పోస్ట్ సెకండరీ దశలో సాధారణ మరియు ప్రత్యేకమైన సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధికి నిబంధన. (UNESCO 1985)

| Acronyms | | |
|---|---|---|
| MHRD | : | Ministry of Human Resource Development |
| MSDE | : | Ministry of Skill Development and Entrepreneurship. |
| NCERT | : | National Councile of Educational Research and Training |
| PSSCIVE | : | Pandit Sundarlal Sharma Central Institute of Vocational Education. |
| NOS | : | National Occupation Standards |
| SSC | : | Sector Skill Council |
| AT | : | Apprenticeship Training |
| NATS | : | National Apprenticeship Training Scheme |
| GOI | : | Government of India. |

**References :**


- Anonymous. 1937. Educational Reconstruction. Hindustani Talimi Sangh. Sevagram. Wardha.
- GOI. 1966. Education and National Development. A Report of the Education Commission. 1964–66. Ministry of Education and Social Welfare, GOI, New Delhi.
- 1986. National Policy on Education-1986 and Programme of Action-1986, Ministry of Human Resource Development, GOI, New Delhi.
- 1988. Centrally Sponsored Scheme on Vocationalisation of Secondary Education. Department of Education, MHRD, GOI, New Delhi.
- 992b. National Policy on Education –1986 (As modified in 1992). Ministry of Human Resource Development. New Delhi.
- 1993b. Scheme of Pre-vocational Education at the Lower Secondary Stage. MHRD, GOI, New Delhi.
- NCERT. 1975. The Curriculum for the Ten-Year School – A Framework. NCERT, New Delhi.
- 1976. Higher Secondary Education and its Vocationalisation. NCERT, New Delhi.


**WEBSITES :**


- Apprenticeship Training: https://apprenticeshipindia.org/
- Central Board of Secondary Education: http://cbse.nic.in
- Ministry of Human Resource and Development: http://mhrd.gov.in/vocational-education-overview
- Ministry of Skill Development and Entrepreneurship: http://www.skilldevelopment.gov.in/
- National Apprenticeship Training Scheme: http://mhrdnats.gov.in/
- National Council of Educational Research and Training: http://ncert.nic.in/
- National Institute of Educational Planning and Administration: http://www.nuepa.org
- National Qualifications Register: http://nqr.gov.in/
- National Skill Development Corporation: https://www.nsdcindia.org/
- PanditSundarlal Sharma Central Institute of Vocational Education (PSSCIVE):
- http://www.psscive.ac.in/